## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ



2లో..


# కరీంనగర్ వార్త

బుధవారం 8, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




## బ్యారేజీ ముప్పుపై హైకోర్టు

# ఆగ్రహం

**ఓసిపి 5పై ఆరా తీస్తున్న అధికారులు..? సుందిళ్ల బ్యారేజీకి ఓపెన్ కాస్ట్‌తో ముప్పు..? ఆగ్రహిస్తున్న ప్రజలు కుదించిన బ్లాస్టింగ్‌లు ఇప్పటికే హెచ్చరించిన బ్యారేజీ అధికారులు ఓపెన్ కాస్ట్‌పై ప్రభావం పడనుందా..?**

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉన్న సుందిళ్ల బ్యారేజీకి సింగరేణి సంస్థతో ముప్పు వాటిల్లే అవకాశాలు ఉన్నాయి. రామగుండం రీజియన్‌లో సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సింగరేణి ఓపెన్ కాస్ట్ గని భవిష్యత్‌పై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవలి కాలంలో ఎదురైన సవాళ్లు చట్టపరంగా కొందరు వ్యక్తులు పేలుళ్ల వల్ల కొన్ని ప్రాంతాలలోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రానున్న కాలంలో బ్లాస్టింగ్‌లు మరింత ఉధృతమైతే ఈ ప్రాంతంలోని ప్రజలు తట్టుకోలేక పోయే అవకాశాలు ఉన్నట్లు వారు కోర్టులో ఫిర్యాదు చేయడం ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం కూడా సింగరేణి పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిందని వార్తలు వచ్చాయి. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ నీరు నిల్వ చేయడానికి సామర్థ్యం గల సుందిళ్ల బ్యారేజీకి కూడా ఈ ఓపెన్ కాస్ట్ గని పేలుళ్ల వల్ల ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఇప్పటికే సుందిళ్ల బ్యారేజీ ఇంజనీరింగ్ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

2లో..

## వేములవాడను యాదాద్రి తరహాలో

# అభివృద్ధి చేస్తాం



2లో..

### మహాశివరాత్రి వేడుకలపై ఎమ్మెల్యే రమేష్‌బాబుతో మంత్రి కేటీఆర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త: భారతదేశంలోనే దక్షిణకాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడకు రానున్న రోజుల్లో యాదాద్రి తరహాలో అత్యద్భుతంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మహా శివరాత్రి జాతరను పురస్కరించుకొని చేసే ఏర్పాట్లతో పాటు వేములవాడ క్షేత్రం అభివృద్ధిపై మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రమేష్‌బాబు, అధికారులతో హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాలకు దేశంలోని అనేక ప్రాంతాల నుండి వేములవాడకు భక్తులు భారీగా విచ్చేస్తారని, ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ భార్య

# ఆత్మహత్య

2వ పేజీలో...

**కుటుంబ కలహాలే కారణమా..?**



ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ భార్య జ్యోతి (32) మంగళవారం తన నివాసంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచిర్యాలలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నల్లమల్ల బాలకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా

# పూర్తి చేయాలి



**సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ బాషా**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం హరితహారం ఈజీఎస్ వర్క్స్ తెలంగాణ క్రీడ ప్రాంగణాలు కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

2లో..

# బ్యారేజీ ముప్పుపై హైకోర్టు ఆగ్రహం





మొదటి పేజీ తరువాయి...

దరిమిల కొందరు అధికారులు కలుగ జేసుకొని పర్యావరణ అధికారులతో ఒక నివేదిక ఇప్పించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న అధికారులు అన్ని రకాలుగా మేనేజ్ చేస్తున్నట్లు తెలిసింది. అలాగే ప్రస్తుతం ఉన్న జనరల్ మెనేజర్ కూడా అన్ని విధాలుగా సాంకేతిక పరమైన విధంగా చూస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ ఓపెన్ కాస్ట్ గనిలో ఒక ఫేజ్ లోకేషన్‌లో ఒక్క బ్లాస్టింగ్‌కు సుమారు 150 ఓల్స్ డ్రిల్లింగ్ చేసి ఒక్క హోల్‌లో కనీసం 45 కిలోల ఎస్ఎంఇ ఎక్స్ ప్లోజివ్స్ నింపి నానెల్స్ విధానంతో రెండు డిటోనేటర్స్ ద్వారా బ్లాస్టింగ్ చేస్తారు. ఇలా చేయడం వల్ల ఓబి అయితే దాదాపు 15వేల క్యూబిక్ మీటర్ల ఈ పేలుడు ప్రభావం చూపుతుంది. అలాగే బొగ్గు అయితే కూడా సుమారు 13 నుంచి 15వేల టన్నులు వసు్తంది. ఈ 150 బ్లాస్టింగ్‌లలో 46 కిలోల చొప్పన అంటే దాదాపు 6750 కిలోల పేలుడు పదార్థాలను వినియోగిస్తారు. ఇక దెబ్బకు పరిసరాలలో సుమారు 500 మీటర్ల దూరంలో ఈ ప్రభావం చూపుతుందని డిజిఎంఎస్‌కు నివేదించినట్లు తెలుస్తుంది. అసలు ఈ పేలుడు ప్రభావం 500 మీటర్ల దూరంను మించి ఉంటుందని, ఇక్కడి కదలికలను బట్టి పలువురు భావిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో ఇక్కడి 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ పంపించిన ఫిర్యాదులతోపాటు సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ కూడా ఈ ప్రాంతంలోని ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో ఫిర్యాదు చేశాడు. దరిమిలా ఇక్కడ పూర్తి స్థాయిలో పరీక్షించారని తెలుస్తుంది. ఏది కానీ ఒక శాఖకు సంబంధించిన పెద్ద స్థాయి అధికారి అందులో మైనింగ్ ఇన్‌స్పెక్టర్ లాంటి వారి నియమాలు పరిశీలించే డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ లాంటి అధికారి స్వయంగా వస్తున్న సందర్భంలో ఇక్కడి గని అధికారులు పూర్తి స్థాయిలో భద్రతాపరమైన చర్యలు తీసుకున్నారని తెలుస్తుంది. ప్రస్తుతం ఓపెన్ కాస్ట్ గనిలో ఆఫ్ సామర్థ్యం గల బ్లాస్టింగ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇవన్నీ నిబంధనలు పాటించడం ఎప్పుడూ సాధ్యమేనా అని కార్మికులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని నిబంధనలతో గని నడిపిస్తే సమర్థవంతమైన విధంగా ఉత్పత్తి సాధిస్తుందా అనే అనుమానాలు అధికారులు సైతం వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజుల్లో ప్రస్తుత జిఎం కల్వల నారాయణ కూడా పదవీ విరమణ చేస్తారు. ఆ తరువాత ఎవరు ఎలా నిర్వహిస్తున్నారని కూడా సింగరేణి ఉన్నత అధికారులతోపాటు కార్మిక సంఘాలు, కార్మికులు, బయటి రాజకీయ నాయకులు కూడా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ



మొదటి పేజీ తరువాయి...

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఉదయాన్నే కొండగట్టుకు చేరుకుని పుణ్యస్నాహాలు ఆచరించి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయంలోని క్యూలైన్లు అన్ని నిండిపోగా ఆలయం ఆవరణలో భక్తులు నిలబడ్డారు. భక్తుల రద్దీతో పాటు వాహనాల పార్కింగ్ వల్ల కొండగట్టు పై జంక్షన్ వద్ద సందడిగా నెలకొంది. మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ గ్రామాలలో నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాలు పల్లె ప్రకృతి వనాలు రైతు వేదికలు వైకుంఠదామాలు తదితర అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించి పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద నూతనంగా నిర్మిస్తున్న పాఠశాలలను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని పనులు త్వరగా పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అధికారులు పనులలో అలసత్వం ప్రదర్శించవద్దని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని పేర్కొన్నారు. అలాగే రెవెన్యూ సమస్యలపై ఎవరైనా ధరఖాస్తు చేసుకుంటే ధరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మంద మకరంద్, డిఆర్‌డిఏ, డిపివో, డిఎల్‌పివోస్, ఎంపిడివో, ఎంపివో, ఎపివోలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడను యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాయి...



ముఖ్యంగా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణం మొత్తంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ముందస్తు జాగ్రత్తగా అదనపు అంబులెన్స్‌లు, ఫైర్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేములవాడ జాతరకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు అదనపు నిధులను కేటాయిస్తామని తెలిపారు. ప్రతి ఏడాది శివరాత్రి వేడుకల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం రాష్ట్ర సాంస్కృతిక శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే వేములవాడ గుడిచెరువు బండ్‌ను వరంగల్ తరహాలో నిర్మించనున్నట్లు మంత్రి కేటిఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలు భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాలకు మారుపేరుగా నిల్వనున్నాయని ఆ దిశగా వాటిని అభివృద్ధి చేసే ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆదేశించారు. సిరిసిల్ల శివారులోని రామప్ప గుట్టపై అతి ఎత్తైన శివుని విగ్రహం, కాటేజీల నిర్మాణం, అడ్వెంచర్ గేమ్స్ అలాగే వేములవాడ శివారులోని నాంపల్లి గుట్టపై కేబుల్ కార్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయానికి వచ్చే పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులలో ఫుట్ పాత్‌లను నిర్మించాలని ఆదేశించారు. అవకాశం ఉన్న ప్రతిచోట వాల్ పెయింటింగ్ ఆర్ట్‌ను ఉపయోగించుకొని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మూలవాగుకు ఆనుకుని ఉన్న బండ్‌ను సైక్లింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్‌గా మారుస్తామన్నారు. చెక్ డ్యాంల నిర్మాణం వల్ల నీటి నిర్వహణతో పాటు, వాటి పరిసర ప్రాంతాలను అందమైన ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజన్న ఆలయానికి అనుసంధానంగా ఉన్న సంస్కృత పాఠశాలకు అనుబంధంగా నృత్య పాఠశాల, సంగీత పాఠశాల ఏర్పాటు చేయడంతో పాటు వాటికి ప్రత్యేకంగా భవన నిర్మాణాలు చేపడతామన్నారు. అత్యున్నత ప్రమాణాలతో వేములవాడ యువత కోసం మినీ స్టేడియం నిర్మాణం తొందరలోనే పూర్తి చేస్తామన్నారు. కొదురుపాక నుంచి వేములవాడ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, నాంపల్లి గుట్టపై రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబుతో పాటు, ఆర్‌అండ్‌బి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్, వేములవాడ ఆలయ అధికారులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ భార్య

## ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

భర్త ప్రవర్తనపై అనుమానంతో భార్య భర్తలు తరుచుగా గొడవ పడుతుంటారని, ఈ కుటుంబ కలహాలతో విసుగు చెందిన ఆయన భార్య జ్యోతి తాను నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోనే ఓ గదిలో ఆమె చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు ముందు భర్తకు మెసేజ్ చేసినట్లుగా సమాచారం. దీంతో విధి నిర్వహణలో ఉన్న బాలకృష్ణ హుటాహుటిన ఇంటికి వచ్చి చూడగా, తలుపుకు లోపలినుంచి బెడం వేసి ఉండడంతో, భార్యను ఎంత పిలిచినా బయటికి రాకపోవడంతో తలుపు బద్దలు కొట్టి లోనికి వెళ్ళాడు. అప్పటికే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలుకు కూతురు భవిష్య (5), కొడుకు రిత్విక్ చౌదరి (8) ఉన్నారు. చిన్నపిల్లలు ఉన్నారనే భావన లేకుండా ఈ అఘాయిత్యానికి పాల్పడడం బాధాకరమైన విషయం, ఆ చిన్నారులకు అమ్మ ప్రేమను దూరం చేస్తూ పిల్లలపై ప్రేమను చంపుకోగలిగినంత ఆవేదన ఆమెకు ఎలా కలిగిందో తెలియదు. తిరిగి రాని లోకాలకు వెళ్లిన జ్యోతి సంఘటన స్థలాన్ని స్థానిక డిసిపి, ఎసిపిలు పరిశీలించారు. మృతురాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నెల్కి సుగుణకర్ తెలిపారు.









# దొంగతనాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు

**- సిసి కెమెరాల ఏర్పాటులో ప్రజలు సహకరించాలి**

**- మంథని సిఐ సతీష్**

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతంలో ఇటీవలి కాలంలో జరిగిన దొంగతనాలు తిరిగి పునరావృతం కాకుండా పోలీసుశాఖ నుండి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని దొంగతనాలు అరికట్టడంలో పోలీసులకు ప్రజల సహకారం పూర్తిస్థాయిలో ఉండాలని మంథని సిఐ సతీష్ అన్నారు. మంగళవారం ఆయన ' ప్రభాతవార్త' తో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న మంథని ప్రాంతంలో ఇటీవలి కాలంలో వివిధ గ్రామాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లనుండి కాపర్‌వైర్లను ఎత్తుకెళ్లటం, విద్యుత్ వైర్లను దొంగిలించటం జరిగిందని అదేవిధంగా మంథని పట్టణంలో రెండు ఇండ్లలో దొంగతనాలు జరిగాయని వీటిపైన పోలీసులు విచారణ జరుపుతున్నారని ఆయన అన్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని దీనికోసం అన్నివిధాలుగా విచారణలు జరుపుతున్నామన్నారు. దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ప్రజలు కూడ పోలీసులకు పూర్తిస్థాయిలోసహకారం అందించా లన్నారు. పట్టణంలోని అన్నివార్డుల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దీనికి తమ వంతుగా సహకారం అందిస్తామన్నారు. ఒక సిసి కెమెరా వందమంది పోలీసులతో సమాన మన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తాళాలు వేసిన ఇంటి సమాచారం పోలీసులకు ఇస్తే ఆ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతిరోజు పెట్రోలింగ్‌ను రాత్రి సమయంలో మరింత ఎక్కువ చేసేవిధంగా చూస్తామన్నారు. మంథని పట్టణంలోని ప్రధాన వీదులతో పాటు ముఖ్యమైన ప్రాంతాల్లో సిసికెమెరాలను ఏర్పాటు చేసేవిధంగా పోలీసుశాఖ నుండి మంథని మున్సిపల్ అధికారులను కోరటం జరిగిందన్నారు. మున్సిపల్ అధికారులు ఈ విషయంలో తమకు సహకరించాలన్నారు. సిసి కెమెరాలు వీలైనన్ని ఎక్కువగా పెట్టే విధంగా ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. మంథని పట్టణంలో జరిగిన దొంగతనాలపైన తాము ప్రత్యేక దృష్టిని పెట్టామని పాతనేరస్తుల కదలికలను కూడ గమనిస్తు న్నామని ప్రజలు ధైర్యంగా ఉండాలని త్వరలోనే దొంగలను పట్టుకోవటం జరుగు తుందన్నారు. ఇంటికి తాళాలు పెట్టి ఊర్లకు వెల్లేవారు పోలీసులకు సమాచారం అందిస్తే ఆ ప్రాంతంలో మరింత నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. దొంగతనాల విషయంలో ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసుల గస్తీని మరింత ముమ్మరం చేసి దొంగతనాలు జరుగకుండా చూడటంతో పాటు దొంగలను పట్టుకునే పనిలో తమ సిబ్బంది నిమగ్నమై ఉన్నారని సిఐ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మంథనిలో వైభవంగా ముగిసిన ఛండీహోమం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని తమ్మచెరువుకట్ట వీధిలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ దంపతులు నిర్వహించిన శ్రీ ఛండీహోమం వైభవంగా ముగిసింది. వేదపండితులు దూలం రమేశ్ సిద్దాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఛండీ హోమంలో పలువురు వేదపండితులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ హోమం ఆదివారం రాత్రి పూర్ణాహుతితో వేదపండితులు ముగించారు. కాగా ఛండీహోమాన్ని పట్టణంలోని పలువురు భక్తులు భక్తిశ్రద్దలతో తిలకించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. చండీహోమం ద్వార నిర్వాహకులతో పాటు ఈ ప్రాంతంలో ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉంటారని వేదపండితులు తెలిపారు. కాగా ఛండీహోమాన్ని నిర్వహించిన దుమ్మని లక్ష్మణ్‌ను పలువురు అభినందించారు.

## ఓవర్ లోడ్ బండరాళ్ళ వాహనాలతో జంకుతున్న జనాలు

**కనీస నిబంధనలు పాటించని లారీ వాహనదారులు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం మీదుగా కొండాపూర్ నుండి కొత్తపల్లి మార్గ మధ్య వరకు గల ప్రధాన రహదారిపై యథేచ్ఛగా ఓవర్ లోడ్ బండ రాళ్ళతో వెళుతున్న వాహనాలను చూసి ప్రయాణీకులు, వాహనదారులు, రోడ్డుకు సమీపంలో ఉన్న నివాసాల్లో ఉండే ప్రజలు జంకుతున్నారు. ఎప్పుడు, ఎక్కడ బండ రాళ్ళతో ప్రమాదం పొంచి ఉన్నదో అని హడలి పోతున్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్ళే లారీలు కనీస నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా రోడ్డు మీద వెళుతున్నారని, బండ రాళ్ళు జారి పడకుండా ఉండే విధంగా రాళ్ళకు రక్షణ తాళ్ళను గానీ ఇతర ప్రమాదాలను నిరోధించే మార్గాలు అవలంభించకుండా ఓవర్ లోడ్‌తో లారీలు వెళుతున్నాయని అంటున్నారు. అసలు ఉన్న రోడ్డు అంతంత మాత్రమే, ఇలాంటి ఈ రోడ్ల మీద ఓవర్ లోడ్‌తో బండ రాళ్ళు తీసుకుపోవడం వలన రోడ్లు కూడా పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, ఇప్పటికైనా ఈ రోడ్ల మీద వెళ్ళే ఓవర్ లోడ్ బండ రాళ్ళ లారీలకు అనుమతులు ఇవ్వద్దని, కనీస నిబంధనలు తప్పని సరిగా పాటింపజేయాలని చిగురుమామిడి మండల అధికారులను, ఉన్నత ప్రజాప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు. గత రెండు రోజుల కిందట రోడ్డు సమీప ఓ గ్రామంలో బండ రాళ్ళు జారిపోయి ఇంటి మీద పడిన ఘటన తెలిసిందే.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల అరోరా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్,1999-20 బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులు,ఆత్మీయ సమ్మేళనం,బృందావనం ఫ్యామిలీ రిసార్ట్ కొండగట్టులో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు, చాలా రోజుల తర్వాత కలుసుకొని,ఆనందోత్సవాలు వెలిబుచ్చారు. పాత విషయాలు జ్ఞాపకం తెచ్చుకొని ఒకరికొకరు ఆనందం వ్యక్తం చేశారు.

## పారుపల్లి కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ ఎన్నిక

**- అధ్యక్షునిగా కోట ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎడవేన కమలాకర్**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా కోట ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా అంబటి చంద్రమౌళి, ఇనుముల సదయ్య, కలవేన గట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎడవేన కమలాకర్, కోశాధికారిగా గోష్కి సంపత్, ప్రచార కార్యదర్శిగా బోడ బాపు గౌడ్‌లను ఎన్నుకున్నారు. అలాగే యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా పర్శ కిషోర్, ఉపాధ్యక్షులుగా సలాకుల రాకరేష్, ప్రధాన కార్యదర్శిగా సంకుర్తుల సాగర్, బిసి సెల్ అధ్యక్షునిగా బోడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎర్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కలవేన నరేష్‌లను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఇనుముల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షునిగా మీనుగు రాజు, ప్రధాన కార్యదర్శిగా సంగి మహేష్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా కలవేన తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఇనుముల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా మాదాసి సమ్మయ్య, పారుపల్లి గ్రామ సోషల్ మీడియాఇన్‌ఛార్జిగా కోట రమాకాంత్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్, గాదం శ్రీనివాస్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్ తదితరులున్నారు.

## పీఎం కిసాన్ అకౌంట్లను పునరుద్ధరించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

కిసాన్ అకౌంట్లో వల్ల కొంతమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతుల అకౌంట్లో పునరుద్ధరించాలి మంగళవారం రోజున ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. వీరి వెంట ఏఈవో గణేష్ లు ఉన్నారు.

## బీరుసాని గ్రామాన్ని బుగ్గారం మండలంలోనే కొనసాగించాలి

**తహశీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు విడిసి విజ్ఞప్తి**

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని బీరుసాని గ్రామాన్ని వెల్గటూర్ మండలంలో కలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.15ను రద్దు చేయాలని మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ద్వారా జిల్లా కలెక్టర్‌కు బుగ్గారం గ్రామాభివృద్ధి కమిటీ విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే బుగ్గారం మండలం 11 గ్రామలతో అతి చిన్న మండలంగా ఉందని, ఇందులో గల గ్రామాలను తొలగించి మరింత చిన్న మండలంగా చేయవద్దని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరారు. గతంలో నియోజకవర్గ కేంద్రంగా, నేడు మండల కేంద్రంగా ఉన్న బుగ్గారం నేటికి సరైన అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి కొప్పుల ఈశ్వర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని బుగ్గారం మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కోశాధికారి చీగిరి అంజన్న, నక్క రాజలింగు, కప్పల శంకర్, రాగన్న, రామన్న, ఏలేశ్వరం గౌరి శంకర్, దిండిగాల సత్యనారాయణ, కొక్కెర రాజమల్లు, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న అపరభద్రాద్రిలో బహిరంగ వేళములు

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థాన ఆవరణలో సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేళములను ఈనెల 15 ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. కావున ఆసక్తి కల వ్యాపారస్తులు నిర్ణీత సమయంలో టెండర్‌లో పాల్గొని టెండర్లను దక్కించుకోవలసిందిగా కోరుతున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు ప్రస్తుతం వాడుకలో ఉన్న బ్యాంక్ చెక్, వంద రూపాయల బాండ్ పేపరు, ఆధార్‌కార్డ్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, ఇతర వివరాలకై ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంను సంప్రదించాలని కోరుచున్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై సిఎం ప్రకటన చేయాలి

**-ప్రకటన చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం**

**-తెలంగాణ రైతు ఐక్య వేదిక**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు 2023-2024 ముగిసే లోపు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై స్పష్టమైన ప్రకటన సిఎం కెసిఆర్ చేయాలని లేని పక్షంలో తెలంగాణ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాని ్న చేపడుతామని తెలంగాణ రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు షేర్ నర్సా రెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు గురిజెల రాజరెడ్డిలు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తమ ప్రభుత్వం ఆధికారంలోకి వస్తే జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయాధారిత షుగర్ ఫ్యాక్టరీ వంద రోజుల్లో తెరిపిస్తామని హామీ ఇచ్చి సిఎం కెసిఆర్ ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకుండా తప్పించుకునే ధోరణిని అవలంబిస్తున్నారాని సిఎంగా పదవి బాధ్యతలు చేపట్టి 8సం.లు గడుస్తున్నా కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించడంలో జాప్యం చేయడంతో చెరుకు రైతులతో పాటు నిరహార దీక్షలు, రాస్తారొకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఎన్నో ఉద్యమాలను, ఎన్నో నిరసన కార్యక్రమాలు రైతులు చేస్తున్నప్పటికి ఎలాంటి స్పందన రాకపోవడం బాధకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా ఖర్చు భారంగా మారిందని టన్నుకు రూ.1300 రవాణా ఖర్చులు భారంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారాని ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకు రైతుల ఇబ్బందుల దృష్ట్యా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ 2023-24 సమావేశాలు ముగిసేలోపో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టర పునరుద్ధరణపై సిఎం కెసిఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని లేని పక్షంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు విధిగా పనులు చేపట్టాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పారిశుద్ధ ్య కార్మికులు విధిగా పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన ఆప్రాన్‌లను పంపణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ఉదయం వేళల్లో రక్షణగా ఆప్రాన్‌లు ఉంటాయన్నారు. కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలుంటాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన పనులతోనే కోరుట్లకు అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తితో కార్మికులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి రమాబాయి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఆదర్శమూర్తి మాత రమాబాయి అని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. మాత రమాబాయి జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళురల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలకు అనుకూలంగా అనుకూలంగా వ్యవహరిస్తూ ఆయన తోడుగా రమాబాయి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, ఉయ్యాల శోభన్, చిట్యాల కరుణాకర్, బద్ది మురళి, గోరుమంతుల నారాయణ, సురేష్, తిరుపతినాయక్, ధశరథం ఉయ్యాల శేఖర్, వరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త రిపోర్టర్ కుటుంబానికి పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త

మేడిపల్లి మండల వార్త రిపోర్టర్ మహ్మద్ రిజ్వాన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా రిజ్వాన్ బావమరిది అమీర్, మామ వాజిద్‌ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీం, షకీల్, ముజు , నజ్జు, వాసిద్, ముఖరాం, అజయ్, ఇబ్రహీం ఒపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, సోహెల్,

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వార్డు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు సమీనా, ఖుదూసియా తబస్సుమ్, సూపర్‌వైజర్ ధనుంజయ్, ఎంఎల్ఎల్‌పీలు ఎస్.సంగీత, బుజ్జమ్మ, రమాదేవి, నాగిరెడ్డి, నిఖిత, డీఈఓ బత్తుల స్రవంతి, ఆశావర్కర్స్ అన్నపూర్ణ, శారధ, జ్యోతి, అంగన్‌వాడీ హిమగిరి మున్సిపల్ సిబ్బంది వేణు, ఆర్‌పీ వనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ ప్రజల శత్రువు కేసీఆర్

కోరుట్ల, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తర తెలంగాణ ప్రజానీకం పట్ల ముఖ్యంగా రైతాంగం పట్ల శత్రువుగా మారాడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ గోదావరీఈ నదీ జలాలను మహారాష్ట్రకు తరలించాలని నాందేడ్ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది ముఖ్యంగా నీళ్ళ, నిధులు, నియామాకాల కోసమని, ఈ విషయంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని ఎందరో త్యాగదనులు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటాలు చేశారన్నారు. కేసీఆర్ ఉత్తర తెలంగాణ ప్రజానీకానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## వన మహోత్సవంలో నరసింహూడు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో ఏడవ రోజున జరిగిన స్వామి వారు సతీసమేతంగా వన మహోత్సవానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారిని అమ్మవారిని ఆభరణాలతో అలంకరించి వారి ఉత్సవ మూర్తులను గుట్ట కింది సమీప అడవిలోకి స్వామి వారి షావతో అడడిలో తిప్పి స్వామివారి వనమోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా రమేష్, ఎంపిపి మసత్తి రమేష్, ఎంపిపి



రమేష్, జెడ్పిటిసి పాత పద్మరమేష్, వైస్ ఎంపిపి లక్ష్మణరావు, ఆలయ మాజీ చైర్మన్ సుమన్‌గౌడ్, అర్చకులు పెద్ద సంతోష్, సంతోష్ మధుబాబు, భక్తులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## బహుజన్ సమాజ్ పార్టీ తోనే బిసిలకు రాజ్యాధికారం

**చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ కొంకటి శేఖర్**

చొప్పదండి ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షులు డా. బిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు బిసిలకు రిజర్వేషనుల పెంపుకోసం చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో చొప్పదండి అద్యక్షులు ఇరుగురాల రమేష్ ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేయడం జరిగింది. ముఖ్య అథితులుగా అసెంబ్లి ఇంచార్జ్ కొంకటి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అదిక జనాబా బిసిలదే అయిన వారికి న్యాయమైన వాటా 52% రిజర్వేషన్‌లను ఇవ్వాల్సిందేనని అన్నారు. బిసిలకు రాజ్యాధికారి బిఎస్పీతోనే సాద్యమని వారు పేర్కొన్నారు. తక్షణమే బిసిల రిజర్వేషన్‌లను పెంచాలని అన్నారు. లేనిచో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లి ఉపాధ్యాక్షులు యండి షమీమ్, కోశాధికారి పిట్ట మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి మోదుగు పవన్ కళ్యాణ్, మండల కోశాధికారి దీకొండ విద్యాసాగర్, చొప్పదండి పట్టణ అద్యక్షులు ఎండి ఆరిఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాచర్ల రోహిత్, చిర్ర మల్లేష్, పొన్నాల ఉదయ్, తదితరులు పాల్గోన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి జాగాలు ఇవ్వాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



అర్హులైన పేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి రూ. 5లక్షలివ్వాలని, పేదలందరికీ ఇంటి జాగాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా ప్రజా సంఘాల కన్వీనర్ జి.తిరుపతినాయక్ అన్నారు. పట్టణంలోని పలువురు మహిళలు కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడాక పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటి జాగాలు ఇస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పినా నేటికీ ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండు ్ల నిర్మించి పేదలకు ఇవ్వాలని, ఖాళీ స్థలం లేకుండాటే నిరుపేదలకు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుమ్మడి రమేష్, నాగరాణి, లక్ష్మీ, లాస్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## బిసిలకు 52% రిజర్వేషన్‌లు సాధించే వరకు బిఎస్పీ పోరాటం ఆగదు

### నియోజకవర్గ ఇంచార్జీ మంద రవీంధర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

బిసిలకు ప్రస్తుతం అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్‌లను,52 శాతం పెంచే వరకు బిఎస్‌పి పోరాటం ఆగదని నియోజకవర్గ ఇంచార్జీ మంద రవీంధర్ అన్నారు.బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో,బిసిలు రిజర్వేషన్‌ల పెంపు కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైనా నియోజకవర్గ ఇంచార్జీ మంద రవీంధర్ మాట్లాడుతూ బిసిల కోసం పోరాడే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ



మాత్రమేనని,కోటి సంతకాల సేకరణలో బిసిలు అందరు పాల్గొని బిసిల సత్తా చాటాలన్నారు.కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలు బిసి వ్యతిరేక పార్టీలు కాబట్టే బిసిల రిజర్వేషన్ సమస్యను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు.రానున్న రోజుల్లో బిసిల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ కాబట్టి బిసిలంతా బిఎస్పీ పార్టీని ఆదరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ కొంకటి శేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు మంకాళి తిరుపతి,మండల అధ్యక్షుడు సైదల దుర్గయ్య,మండల ప్రధాన కార్యదర్శి మ్యాక గంగరాజు,అసెంబ్లీ అక్కెనపల్లి శేఖర్, సీనియర్ నాయకులు పెగ్గెర్ల మహేంధర్, మండల నాయకులు పెంట మల్లేషం,బండపెల్లి అంజయ్య,హృతిక్,పవన్ యాదవ్,అశోక్,పెంట నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 16వ వార్డులో జరుగుతున్నటువంటి కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సిబ్బందితో పాటు లబ్ధిదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు.అనంతరం మొదటి సారి తమ వార్డుకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌ను స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్ శాలువాతో సన్మానించి,స్వీట్ తినిపించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు తోట మల్లికార్జున్,బొడ్ల జగదీష్,కూసరి అనిల్,నాయకులు బండారి నరేంధర్,జగన్ మోహన్‌రెడ్డి,వాసు తదితరులు పాల్గొన్నారు.

## సంతు మహారాజ్ జయంతి వేడుక

రామడుగు ప్రభాతవార్త:



మండల ఎస్సీ మోర్చా అద్యక్షులు చంటి జితేందర్ ఆద్వర్యంలో సంతు రవిదాస్ మహారాజు జయంతి వేడుకను పురస్కరించుకుని మండలంలోని వెదిర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బిజేపి రాష్ట ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ పెరక శ్రావణ్‌కుమార్ ముఖ్య అథితిగా హజరై వారికి 40 నోటుబుక్కులు, 40 పెన్నులు అందజేశారు. అనంతరం జాడి బాలారెడ్డి మాట్లాడుతూ సంతు దివాస్1377 శతాబ్దానికి చెందినవారని ముస్లిం పరిపాలకులు హిందువులను మత మార్పిడిలకు ప్రోత్సహిస్తూ ముస్లిం మతంలోకి రావాలంటూ చేసినదాడులను వ్యతిరేకిస్తూ హిందువులందరిని మత మార్పిడిలకు దూరంగా ఉండాలని సంతు రవిదాస్ ఉపన్యాసాల ద్వారా రచనలు గేయాల ద్వారా ఐక్యమత్యాన్ని చాటి చెప్పిన గొప్ప వ్యకి సంతు రవిదాస్ అని అన్నారు. ఆయనను స్పూర్తిగా తీసుకుని దేశంలో రాష్టంలో హిందువులంతా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు రామకృష్ణ, గుడిపాక రాములు, మండల కిసాన్ మోర్చ అద్యక్షులు ఎడవెల్లి రాజిరెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాము, బూతు అద్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, మంచికట్ల మహేష్, హరికృష్ణ, రామకృష్ణ, ఎడవెల్లి మహిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బాలకృష్ణ, తిరుపతి పాల్గోన్నారు.

## మాత రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:

రామడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోనేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవా సామాజిక న్యాయం చొప్పదండి నియోజక వర్గం అద్యక్షులు జెట్టిపల్లి అనిల్‌కుమార్ ఆద్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థినిలు ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు అందరూ కలిసి రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు అంబేద్కర్ సంఘం రామడుగు మండల అద్యక్షులు పర్లపల్లి మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగులకు అసెంబ్లీలో పే స్కేలు ప్రకటించాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ తరపున పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఐకెపి ఉద్యోగులకు నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రకటించిన విధంగా అదే శాఖలో పనిచేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులకు కూడా పే స్కేల్ వర్తింపజేయాలని ఉపాధి హామీ ఉద్యోగులు డిమాండ్ చేశారు.ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశంలో ఉపాధి హామీ ఉద్యోగులకు కూడా పే స్కేల్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన చేయాలని కోరుకుంటూ,జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ బాషా,అడిషన్ కలెక్టర్ మంద మకరంద్,లక్ష్మి నారాయణకు ఉపాధి హామీ ఉద్యోగుల తరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఎసి చైర్మన్ తిరుపతిరావు,ఎపిఓ అధ్యక్షుడు గంగాలక్ష్మణ్,ఈసిల అధ్యక్షులు మనోజ్,ఈసి మెంబర్ రాజేంధర్,సుజన్ శ్రీధర్,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటులో ఉల్లంపల్లి యువత ఔదార్యం

### 90వేల విరాళం, అభినందించిన ఎస్సై దాస సుధాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాట్లు ఎస్సై దాస సుధాకర్ ఆధ్వర్యంలో శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో ఉల్లంపల్లి గ్రామ యువత స్వచ్చంధంగా ముందుకు వచ్చి మేము సైతం మా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటులో అంటూ విరాళాలు సేకరించారు. యూత్ అధ్యక్షులు సుదగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత నాలుగు, అయిదు రోజులుగా శ్రమించి 90వేల రూపాయల గ్రామ యువకుల నుండి విరాళాలు సేకరించగలిగారు. ఇట్టి అమౌంట్‌ను మంగళవారం రోజున ఎస్సై సుధాకర్ సమక్షంలో సీసీ కెమెరాల వెండర్ మహేష్‌కు చెక్కును అందజేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. విరాళాలు ఇచ్చిన వారిలో సుదగోని శ్రీనివాస్, కానవేని సతీష్, జనవేని రమేష్, ఎంపిటీసీ రాగుల రమేష్, చట్ల రవి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, కానవేని సాంబరాజు, తిరుపతి, సుధగోని శ్రీధర్, కానవేని జితేందర్ తదితరులు పాల్గొన్నారు. సీసీల ఏర్పాటుకు ఎక్కువ సంఖ్యలో విరాళాలు అందించిన ఉల్లంపల్లి గ్రామ యువకులను ఎస్సై ఈ సందర్భంగా అభినందించారు.

## శ్రీ ఆంజనేయ విగ్రహ ఏర్పాటుకు రూ.5 వేలు విరాళం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ ఆలయం వద్ద ఏర్పాటు చేయబోయే శ్రీ ఆంజనేయ విగ్రహానికి కళ్యాణి అకాడమిక్ హైట్స్ పాఠశాల యాజమాన్యం రూ.5 వేలు ఆలయ కమిటీ వారికి మంగళవారం అందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్,ప్రిన్సిపల్ దూడ జీవన్,వైస్ ప్రిన్సిపల్ స్వాతి,స్వాములు పాల్గొన్నారు.

## సిఏ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన సిరిసేడు వాసి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఇటీవల వెలువడిన సిఏ ఫైనల్ ఫలితాల్లో ఇల్లందకుంట మండంలోని సిరిసేడు గ్రామానికి చెందిన భోగం సువర్ణ-సంజీవ్‌ల కుమారుడు భోగం శ్రీకాంత్ ఉత్తీర్ణతను సాధించి మట్టిలో మానిక్యం అని నిరూపించుకొన్నాడు. కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించి విద్యార్థులకు ఆదర్శప్రాయుడుగా నిలిచాడు. విషయం తెలుసుకొన్న మండల కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ తమ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్రీకాంత్ సిఏ ఫలితాల్లో ప్రతిభ కనబర్చడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి అతన్ని శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అతను తను అనుకున్న గోల్‌ను సాధించి తన కుటుంబానికి, సిరిసేడు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు.

## శ్రీరాములపల్లిలో కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభించిన సర్పంచ్ మొగిళి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

ఇల్లందకుంట మండలంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాములపల్లి గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ తిప్పరబోయిన మొగిళి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంప్‌లో మొత్తం 121 మందికి పరీక్షలు నిర్వహించి 36 మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి డి.రమ,క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, డీఈవో రామనాథన్,హెల్త్ అసిస్టెంట్ వి.దామోదర్, పిహెచ్ఎన్ శ్యామల, హెల్త్ సూపర్‌వైజర్ అనిత, ఏఎన్ఎమ్‌లు సునిత, అరుణ, పంచాయితి సెక్రటరి కొండాల్‌రెడ్డి, కారోబార్ టి.వీరన్న, ఆప్టోమెస్టిస్ట్ రష్మిత,ఆశాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# మనిషి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనది

### -సక్సెస్‌లో ఉన్న కిక్కే వేరు

### -సిఐ లక్ష్మినారాయణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మనిషి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని, ప్రతి విద్యార్థి ప్రణాళికబద్దంగా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సక్సెస్‌లో ఉన్న కిక్కే వేరని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్ ప్రభావంపై, సైబర్ నేరాలపై, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని విద్యార్థి దశంలో వచ్చే ఆరు సం.లు కష్టపడి చదివి, 60సం.లకు పైగా బంగారు భవిష్యత్‌ను సుఖవంతం చేసుకోవాలని తెలిపారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఈ నెల రోజులు ఏకాగ్రతతో, ఓ ప్రణాళికబద్దంగా చదివి పరీక్షల్లో మంచి ఫలితం సాధించాలని సూచించారు. అలాంటి నేరాగాళ్ళ బారిన పడకుండా జాగ్రత్త పడాలని అవసరమైతే 1930కి డయల్ చేయాలని తెలిపారు. అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.అరిగెల గంగాసాగర్ అనం తరం మెట్‌పల్లి ఎస్సై శ్యామ్‌రాజ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పానీయాలు సేవించడం, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సమయం విలువ తెలియ కుండా యువత అన్‌లైన్‌తోనే చెడిపో తున్నారాని ఆడపిల్లలకు ఆదప సమయంలో అన్ని వేళలలో షీ టీమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు సబ్జెక్టులలో ఎటువంటి అనుమ నాలున్న ఉపాధ్యా యులను అడిగి తెలుసుకోవాలని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎంతో సహకరిస్తారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గంగాధర్, జగపతి, నర్సయ్య, భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

### -ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రజా అవసరాలకు అనుగుణంగా వారికి ఉపయోగకరమైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు చేస్తానని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి నిర్మాణం కోసం తన వంతుగా రూ.25లక్షల నిధులు మంజూరుకై హామీ ఇచ్చారు. అనంతరం నిర్మాణ పనులు పరిశీలించారు. వీరి వెంట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ లావణ్య, ఉప సర్పంచ్ శ్రీధర్, ఎంపిటిసి పుష్ప, సంఘ నాయకులు దుద్దుల తిరుపతి, మాసం రమేష్, గుర్రాల రాకేష్, మారిశెట్టి మోహన్, తదితరులున్నారు.

## డివిజన్ స్థాయిలో రాణించిన వేములకుర్తి విద్యార్థులు

### -సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు పెంట లింబాద్రి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం డివిజన్ స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్, టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించగా సైన్స్ ఎగ్జిబిషన్‌లో వేములకుర్తి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు స్పందన, రాణి, పాతర్ల హరిణిలు ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా వీరిని ఆర్డిఒ వినోద్‌కుమార్ గోల్డ్ మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. డివిజన్ స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి వేముకుర్తి విద్యార్థులు నేమూరి అనుష్క మొదటి స్థానంలో, బండమీది రచన తృతీయ స్థానంలో నిలిచారు. కాగా వీరిని ఆర్డీఒ వినోద్‌కుమార్ ట్రోఫీని, గోల్డ్ మెడల్‌ను అందజేసి అభినందించారు. కాగా డివిజన్ స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్, టాలెంట్ టెస్ట్‌లో రాణించి అవార్డులు అందుకుని ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకున్న విద్యార్థులను ప్రోత్సాహిస్తూ బిఆర్ఎస్(టిఆర్ఎస్) మండల ప్రచార కార్యదర్శి పెంట లింబాద్రి శాలువతో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జంగిలి ఆశోక్, ఉపాధ్యాయులు, నాయకులు ఆరె రమేష్, రాధారపు దేవదాసు, ఇజప్ రాజరెడ్డి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## అడవుల ప్రాముఖ్యితపై విద్యార్థులకు అవగాహన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని ఇబ్రహీంపట్నం అటవీ సెక్షన్ పరిధిలోని వేములకుర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు వాన దర్శిని కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి రేంజ్ ఫారెస్ట్ ఆధికారి సౌకత్ ఆలీ వేములకుర్తి ఫారెస్ట్‌లో విద్యార్థులకు అడవుల యొక్క ప్రాముఖ్యతను, నర్సరీలో చెట్లను పెంచడం, ఎలా వాటి ఉపయోగాలు ఉన్నాయో క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చైతన్యశ్రీ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరుతున్నాయని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు తెలిపారు. మంగళవారం మండలంలోని సత్తక్కపల్లి, రాజేశ్వర్‌రావుపేట, విట్టంపేట, మెట్లచిట్టాపూర్, రంగారావుపేట, కెసిఆర్ తండా, జగ్గాసాగర్, ఆత్మకూర్ గ్రామాలలో సిసి రోడ్లు, నూతన గ్రామపంచాయితీ భవనాలకు ఎమ్మెల్యే, జడ్పి చైర్‌పర్సన్‌లు శంఖుస్థాపన చేశారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఎంపిపి మారు సాయిరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు అందజేశారు. అనంతరం రాజేశ్వర్‌రావుపేటలో బస్తి దవాఖాన భవన నిర్మాణం కోసం శిలఫలకాన్ని ఆవిష్కరించారు. కాగా అయా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే, జడ్పిచైర్‌పర్సన్‌లను ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు , గ్రామస్థులు డప్పుల చప్పులతో ఘనంగా స్వాగతం కలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో చెడిపోయిన రహదారుల వల్ల ఇబ్బందులు పడకుండా గుంతల్లేని రోడ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆధికారులు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య ఫౌండేషన్ సేవలు అభినందనియం

### - ఎంఇఒ అంబటి వేణుకుమార్

చొప్పదండి ప్రభాతవార్త:

విద్య ఫౌండేషన్ ప్రభుత్వ విద్యార్థులకు నిరుపేదలకు అందిస్తున్న సేవలు అభినందనియమని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్య ఫౌండేషన్ ఆద్వర్యంలో పరీక్ష ప్యాడులను వివేకానంద పుస్తకాలను వితరణగా విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. గత కొద్ది కాలంగా వీరు అందిస్తున్న సేవలను విద్యార్థులు వినియోగించుకుని విద్యారంగంలో రాణించడం హర్షనియమని అన్నారు. విద్యా ఫౌండేషన్ చైర్మెన్ పచ్చునూరి తిరుపతి మాట్లాడుతూ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడులను లక్ష రూపాయల వ్యయంతో ముద్రించి అందిస్తున్నామని అన్నారు. వీటిని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాధరాణి, విద్యా కమిటి చైర్మెన్ వాజిద్ ఆలీ, సభ్యులు సామల వెంకటేష్, మామిడి రాజేష్ పవార్, పైద మహేష్, బొద్దుల వెంకటేశం, సిరిపురం శేఖర్, దాసరి మునిందర్, తదితరులు పాల్గోన్నారు.

## బోధనా నైపుణ్యాలు పెంపొందించుకునేందుకే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్‌లోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో భోదిస్తున్న ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆనందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం వృత్తిపర నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా విద్యార్థులు అభ్యసన సామార్థ్యా సాధిస్తారాని అందుకు ఈ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం తొలిమెట్టు మండల నోడల్ అధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసినప్పుడే తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొల్కొండ నాగరాజు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని బోయవాడలో గంగపుత్ర సంఘంలో నిర్వహిస్తున్నటువంటి కంటి వెలుగు శిబిరాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటి వైద్యులకు పలు సూచనలు చేశారు. అలాగే ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలందరికి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించి కంటి వైద్య శిబిరానికి తీసుకరావాలన్నారు. ప్రజల యొక్క పూర్తి సమాచారంను నమోదు చేసి వారికి అవసరమైన మందులను పంపిణీ చేయాలన్నారు. అలాగే శిబిరంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, వైదు ్యలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులున్నారు.

## మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శ్రీమల్లన్న స్వామి వారి జాతర సందర్భంగా మల్లన్న స్వామి ఆలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నరి ్సంగరావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు జువ్వాడిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ సాయి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేంధర్‌రెడ్డి, రాజిరెడ్డి, గూడ శ్రీకాంత్, నయిమ్, చిన్నారెడ్డి, చిట్టక్క, ధర్మక్క, మాజీ సర్పంచ్ గొల్లపల్లి లక్ష్మి, జెట్టి లక్ష్మణ్, జక్కుల మల్లేశం, మహేష్, గంగామల్లయ్య, బర్ల మల్లేష్, కోటగిరి ఆనంద్, అరుణ్, యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దేశంలో రైతు కుటుంబాలను ఆదుకుంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర.

రైతు కుటుంబాలను ఆదుకుంటున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణా మాత్రమేనని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముదుపు తిరుపతిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతుని కుటుంబానికి 5లక్షల రైతుభీమా ప్రొసిడింగ్‌ను మంగళవారం అందించారు. భూమి ఉన్నా రైతుకు భీమా వర్తించడం వల్ల రైతుకుటుంబానికి భరోసా నిచ్చిందని అన్నారు.తెలంగాణా రాష్ట్రం వచ్చాకా రైతు కుటుంబాలకు వెలుగులు నింపిన ఘనత ముఖ్యమం త్రి దేనని అన్నారు. ఈకార్యక్రమంలో కాచిరెడ్డిపల్లి సర్పంచ్ జోగు లక్ష్మిరాజం,జెడ్పిటిసి



సభ్యులు కొండగట్టు దేవాలయం ఆలయకమిటి డైరెక్టర్ పుల్కం అనురాధ నర్సయ్య,సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్, తదితరులు పాల్గొన్నారు. కొట్ల నర్సింహుపల్లిలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీగంగాధర మండలం కొట్ల నర్సింహు పల్లిలో చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ మంగళవారం ఆరుగురికి 6లక్షల 6వందల 96రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆడపిల్లల పెళ్ళిలకు కళ్యాణలక్ష్మీ ఒక వరమని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## 36వార్డులో కంటి వెలుగు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని వెంకంపేట 36వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి సంబందించిన అద్దలను అందించడం జరుగుతుందని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచిత పరీక్షలు నిర్వహించాడం జరుగుతుందని అన్నారు.వార్డు ప్రజలందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, అకుల చిన్న, నాయకులు మధు,లక్ష్మినారయణ,వెంకటేష్, అశోక్,నర్సయ్య,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటాం

### పట్టణ సిఐ అనిల్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోబడుతుందని పట్టణ సిఐ అనిల్ కుమార్ అన్నారు.జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో నెల రోజుల నుండి నిర్వహించిన డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన



82 మందిని మంగళవారం కోర్టులో హాజరు పరిచారు.ఈ సందర్బంగా కోర్టులో వారికి జరిమాన విధించాడం జరిగిందన్నారు .అనంతరం వారికి స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవరాదని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదలను వివరించారు.ట్రాఫిక్ నింబందనాలు తప్పకుండా పాటించాలని సూచించారు.చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుడదని తల్లిదండ్రులకు తెలిపారు.త్రిబుల్ డ్రైవింగ్ చేయారాదని అన్నారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడవరాదని,ఇన్సురెన్స్ వాహనాలు కల్గియుండాలని అన్నారు. హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కౌన్సిలింగ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ రాజు,ఎఎస్ఐ కానిస్టేబుల్స్ ఉన్నారు.

## సైనిక్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ రుక్మాపూర్ పాఠశాలలో 6వ తరగతి, 11వ తరగతిలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సి.హెచ్. లచ్చయ్య తెలిపారు. ఈ మేరకు 2023-24 విద్యా సంవత్సరంనకు గాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15 చివరి తేది అని తెలిపారు. ఫిబ్రవరి 17 నుండి విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 26 ఆదివారం రోజున ఉంటుందని అన్నారు. ఎస్.సి.లకు 75%, బిసిలకు 2%, ఎస్.టి.లకు 6%, బి.సి. లకు 12%, మైనార్టీలకు 3%, ఒ.సి., ఇ.బి.సి. 2% రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ విజేతకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్‌లో బంగారు పథకం సాధించిన అంజనేయులు గౌడ్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని క్రిష్ణవేణిటాలెంట్ స్కూల్‌లో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించి అభినందించి మాట్లాడారు. రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన పులి ఆంజనేయులు గౌడ్ బంగారు పథకాన్ని గెలువడం మన జిల్లాకే కాదు, రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. విద్యార్థులు కూడా విద్యారంగంలో రాణిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

## హమాలి, గీత కార్మికులకు టీ షర్టులు, బట్ట సంచులు పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

ఓదెల మండలం గుంపుల గ్రామంలోని హమాలీ, గీత కార్మికులకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ సూచన మేరకు కార్మికులకు జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి దండే



వెంకన్నపటేల్, ఛాతల్ల కాంతయ్య ఆధ్వర్యంలో టీ షర్టులు, బట్టసంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా రూపుమాపాలని ఉద్దేశంతో కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటిఇంటికి బట్ట సంచులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతు కేసీఆర్ సేవాదళం అందరికంటే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఇట్టం శ్రీనివాస్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు బత్తిని ఎల్లయ్య, కార్మికులు రమేష్‌కుమార్, ప్రభాకర్, సమ్మయ్య, సంతోష్, లచ్చయ్య, కార్మికులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఔషధ ఉద్యానవనం ఆనందనీయం-టీబీజీకెఎస్ నాయకులు

రామగిరి,ఫిబ్రవరి07,ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఆధ్వర్యంలో సి2క్వార్టర్ల పరిధిలోని ఖాళీస్థలంలో ఔషధ ఉద్యానవనం ఏర్పాటు ఆనందనీయమని ఆర్జీ3 టీబీజీకేఎస్ మాజీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య అన్నారు. వివరాల్లోకి వెళ్తితే మంగళవారం ఆర్జీ3 ఏరియాలోని సి2క్వార్టర్ల పరిధిలో ఉన్న ఖాళీస్థలంలో వివిధ 70రకాల ఔషధ మొక్కల్ని నాటడంకు యాజమాన్యం శ్రీకారం చుట్టింది. ఈక్రమంలో ఆర్జీ3 ఏరియా ఫారెస్ట్ డిజియం బానోతు కర్ణ నాయక్‌తో కలిసి ఔషధ ఉద్యానవనంలో చేపడుతున్న పనులను పరిశీలించారు మాజీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య. ఈక్రమంలో వివిధ రకాల ఔషధ మొక్కల్ని సుమారుగా 70రకాల మొక్కలునాటడంకు శ్రీకారం చుట్టిన యాజమాన్యం అందుకు చర్యలు తీసుకొని పనులు చేపట్టడం ఆనందనీయమన్నారు. అదే విధంగా ఈఔషధ ఉద్యానవనం చుట్టు ఫెన్సింగ్ వేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీబీజీకెఎస్ జీయం కమిటీ సభ్యులు బుత్తుల రమేష్, ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు, ఒసిపి2 ఫిట్ సెక్రటరీ డి.మంగయ్య, తదితర సింగరేణిలోని ఉద్యోగులు సంతోష్ యాదవ్, చంద్రశేఖర్ రావు, రామిని వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరు వ్యాయామంపై దృష్టి సారించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



ప్రతిఒక్కరు వ్యాయామంపై దృష్టి సారించి ఆరోగ్యంగా ఉండాలని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ అన్నారు. లైఫ్‌స్టైల్ డిసీజెస్ అను అంశంపై ఫిట్నెస్ ట్రైనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో బిజీ లైఫ్ కారణంగా ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయని, నిరంతరం ఒత్తిడితో సతమతమవుతున్నారని, ఫలితంగా పలు వ్యాదులకు గురవుతూ ఒక్కోసారి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. కావున ప్రతిఒక్కరు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంతింటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సొంతింటినిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్ అన్నారు. ఈ మేరకు చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పెరిగిన ధరలు సామాన్యూనికి అందుబాటులోలేవని రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి నిర్మాణానికి మూడు లక్షలు ఇస్తామని ప్రకటించిందని మరో రెండు లక్షలు పెంచి ఐదు లక్షలు అందజేయాలని అన్నారు. సొంత స్థలం లేనివారికి డ్రా పద్ధతిలో కాకుండా అర్హులైన అందరికి డబుల్‌బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గొడిశెల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధే మా ఎజెండా

- 47, 48వ డివిజన్‌లలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర
- కొనసాగుతున్న కాంగ్రెస్ యాత్ర - అభిమానంతో దగ్గరికి వస్తున్న ప్రజలు
- ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్న రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రజల అభివృద్దే మా ఎజెండా అని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర 2వ రోజు ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలలో మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే మా ఎజెండా అని వారికి వివరిస్తూ వారి వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా సమస్యలు పరిష్కరించడంలో తెరాసా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎలాంటి సమస్యలు కలుగకుండా వ్యవహరిస్తామని రాజ్‌ఠాకూర్ మహిళలకు ప్రత్యేకంగా తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రామగుండం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 47, 48వ డివిజన్‌లలో పెద్దపల్లి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో స్థానికులు స్థానికంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను మక్కాన్‌సింగ్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ అస్తవ్యస్తంగా మారిన కార్పొరేషన్‌లో అవినీతి తప్ప అభివృద్ధి లేదని, కమీషన్‌లపై ఉన్న శ్రద్ధ ప్రజలపైన లేదని, ఇలాంటి పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని, దానికి అందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కోరారు. 47, 48వ డివిజన్‌ల అధ్యక్షులు జియా జక్కుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పాదయాత్రలో కో ఆర్డినేటర్ నజీమొద్దీన్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ముస్తాఫా, గాదం విజయ, గట్ల రమేష్, నజీం, కోట సతీష్, ఆసిఫ్, మేకల పోశం, మహేందర్ రెడ్డి, తాజ్, ముజ్జు, ఆఫ్రోజ్, జావిద్, షఫీ, నజీర్, ప్రవీణ్, మొగిలి, తిరుపతి, అమ్ము రాజు, సోమని రఘు, సోమని రాజయ్య, నాగరాజు, మహేష్, హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్, చిలుక రామ్మూర్తి, తిరుపతి రెడ్డి, సిరిశెట్టి సతీష్, నంది వెంకటేష్, మహేష్, కార్తీక్, స్థానిక నాయకులు, కార్యకర్తలున్నారు.





## కార్మిక భీమా కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుంది

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్,ప్రభాతవార్త :** ప్రాజెక్టులు, భవన నిర్మాణాలు, రోడ్లలాంటి భారి చిన్న తరహా పరిశ్రమలో పనిచేసే కార్మిక కుటుంబాలకు ఆపత్కాలంలో కార్మిక భీమా కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో ఇటీవల మృతి చెందిన ఐదుగురు భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సు రెన్స్ ఉన్నందున ప్రభుత్వం ద్వారా రూ.6.50 లక్షలు మంజూరుగా ఒక్కొక్క కుటుంబానికి రూ.1.30 లక్షలు నగదును ఆదివారం పెగడపల్లి పర్యటనలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక భీమా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడితో పాటు కూలీలకు, భవన నిర్మాణ పనులు చేసే వారికి రక్షణ కల్పిస్తూ, ఆ కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన ఆ భీమాకు ధరఖాస్తు చేసుకోవాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జెడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి, కార్మిక విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా సభ్యులు సిగిరి ఆనంద్, సర్పంచ్ బోడకుంటి రమేష్, గుండా జగదీశ్వర్, జూపాక కుమార్, బండెల నర్సయ్య, గొల్లపల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పరీక్ష ఫలితాలలో అల్ఫోర్స్‌కు పర్సంటైల్ పంట




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** జనవరి 2023లో నిర్వహించబడిన ఐఐటి, జేఈఈ మెయిన్ 2023 మొదటి విడత పరీక్ష మంగళవారం రోజు విడుదలైన ఫలితాల్లో వివిధ క్యాటగిరీలో అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో పర్సంటైల్ సాధించారు. ఏ ఇషాంత్ రెడ్డి 99.81 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో నిలువగా ఆర్ సుహాసిత 99.66, యమ్ చిన్మయ్ 99.58, యమ్ అభిరామ్ 99.55, ఎస్ ప్రణతి 99.29, వి వేణు గోపాల్ 99.23, పి నిశాంత్ 99.07, ఏ సంపత్ 99.06, బి రిషి 98.76, ఎస్ సాయిచరణ్ 98.75, కె శోభితమ్‌రెడ్డి 98.63, డి వివేక్‌వర్ధన్ 98.39, ఎస్ ఉజ్వల్ 98.24, ఆర్ చేతన 98.24, ఎల్ సాయితేజ 98.15, టి అనుదీప్ 98.13, జి సుసుమ్నాదేవి 97.86, ఏ చందనశ్రీ 97.72, కె లాహూతి 97.67, వి శ్రీహర్ష 97.43, ఏ అక్షయ 97.41, ఇ అన్విసాయి 97.25, సిహెచ్ సుమిత్రాదేవి 97.17 పర్సంటైల్ సాధించారు. అనేక మంది విద్యార్థులు 90 ఆపై పర్సంటైల్ సాధించడం విశేషం. రాబోయే ఐఐటి, నీట్, ఎంసెట్‌లో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత పర్సంటైల్ సాధిస్తారని విశ్వసిస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా: వి నరేందర్‌రెడ్డి తెలిపారు. ఐఐటి మెయిన్ ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

## మొదటి విడత ఐఐటి-జెఈఈ పరీక్ష ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు పర్సంటైల్ పంట

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జనవరి-2023లో నిర్వహించబడిన ఐఐటి-జెఈఈ (మెయిన్) 2023 మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేయబడ్డాయి. ఈ ఫలితాలలో జగిత్యాల పురానిపేట అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలో అద్భుత ప్రతిభతో జాతీయ స్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారు. వి.వేణుగోపాల్ 99.23 పర్సంటైల్లో నిలువగా ఈ.అన్విత్‌సాయి 97.25, టి.స్ఫూర్తి 95.03, సిహెచ్.శ్రీముఖి 91.69, వినిత 91.28 పర్సంటైల్లు సాధించారు. రెండవ విడత ఫలితాలలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధించారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించామని, రాబోయే ఐఐటి (ఎడివి) నీట్, ఎమ్‌సెట్‌లో కూడా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేంధర్‌రెడ్డి అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో జీరో కేటాయింపులపై మండిపడుతున్న గల్ఫ్ కార్మికులు

- నువ్వు కుండ కాడ చూస్తే.. మేము కూడ చూస్తాం
- అంటున్న గల్ఫ్ వలస జీవులు - పసుపు బోర్డులాగా....గల్ఫ్ బోర్డు సాధన ఉద్యమం
- రాజకీయ మార్పులు తెస్తుంది.
- 13 అసెంబ్లీ నియోజకవర్గాలపై ఫోకస్ చేసిన గల్ఫ్ వర్కర్స్ పొలిటికల్ ఫోరం


**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇటీవల బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి కేటాయింపులు చేయలేదని, దీనిపై ప్రతిపక్షాలు కూడా మాట్లాడటం లేదని గల్ఫ్ జేఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ అన్నారు. రాజకీయ పార్టీలకు మంగళవారం ఒక బహిరంగ లేఖ రాశారు. బడ్జెట్‌లో జీరో కేటాయింపులు చేశారని, మేము కూడా జీరో అనే పదంపై దృష్టి పెట్టామని అన్నారు. జీరో పవర్‌తో ఖర్చులేని రాజకీయం, అదే జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేద్దామని అనుకుంటున్నామని ఆయన అన్నారు. మీ జీవితంలో ప్రతిదీ రాజకీయమే నిర్ణయిస్తున్నప్పుడు, మీ భవిష్యత్తు రాజకీయాలు ఎలా ఉండాలో నిర్ణయించుకోండి అనే సూక్తి ప్రకారం గల్ఫ్ కార్మికుల సమస్యకు రాజకీయ పరిష్కారం కోసం ఆలోచిస్తున్నామన్నారు. ఖరీదయిన కార్పొరేట్ రాజకీయ శక్తులను అడ్డుకొని సామాన్య గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ రిటనీలు, వారి కుటుంబ సభ్యులు ఒక రాజకీయ పరిష్కారం కోసం ఆలోచిస్తున్నారన్నారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ నినాదం స్ఫూర్తితో క్షేత్ర స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గం యూనిట్‌గా మా కార్యకలాపాలు ప్రారంభిస్తామని రవిగౌడ్ అన్నారు. ఉద్యమానికి, రాజకీయానికి భిన్నత్వంలో ఏకత్వం లాంటి పోలిక ఉంటుంది. నాన్ పొలిటికల్ ఉద్యమం, పొలిటికల్ ఫైట్ రెండూ ఏక కాలంలో జరుగుతాయని, ఉద్యమాన్ని చిన్న చూపు చూసిన ఫలితంగా గల్ఫ్ కార్మికుల రాజకీయ వేదిక ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక గల్ఫ్ వలసలు ఉన్న ఈ క్రింద 13 అసెంబ్లీ నియోజకవర్గాలను (1.నిర్మల్, 2.ముదోల్, 3.ఖానాపూర్(ఎస్టీ), 4.వేములవాడ, 5.సిరిసిల్ల, 6.చొప్పదండి (ఎస్సీ), 7.బాల్కొండ, 8.ఆర్మూర్, 9.కోరుట్ల, 10.జగిత్యాల, 11.ధర్మపురి (ఎస్సీ), 12.ఎల్లారెడ్డి, 13.కామారెడ్డి) మొదటి బ్యాచ్‌లో ఎంపిక చేయాలని సూచనలు వచ్చాయని, ఒక మోస్తరు గల్ఫ్ వలసలు ఉన్న మరిన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను రెండవ బ్యాచ్‌లో ఎంపిక చేస్తామని రవిగౌడ్ అన్నారు.



## గురుకుల భవన నిర్మాణానికి రూ.17 కోట్లు మంజూరు

- మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గొల్లపల్లి మండల ప్రజా ప్రతినిధులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని గొల్లపల్లి సాంఘీక సంక్షేమ గురుకులానికి కొత్త రూపు సంతరించుకోనుంది. మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో నాబార్డ్ ద్వారా రూ.50 కోట్లు కేటాయించగా ధర్మపురిలోని ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 19 గురుకులాలను తీర్చిదిద్దాలని సంకల్పించింది. అందులో భాగంగా నియోజకవర్గ పరిధిలో గొల్లపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల భవన సముదాయ నిర్మాణానికి రూ.17 కోట్లు కేటాయించారు. అలాగే ఈ పాఠశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ గురుకుల ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే భవన సముదాయ నిర్మాణానికి ఇప్పటికే గొల్లపల్లిలోని 735 సర్వేనెంబర్‌లో 7 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంలో రూ.17 కోట్లతో 6 నుంచి 12వ తరగతి వరకు విద్యనభ్యసించడానికి సకల సౌకర్యాలతో కూడిన భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా గురుకుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జెడ్పిటిసి జలేందర్, ఎంపిపి శంకరయ్య, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ఎఎంసి చైర్మన్ హనుమండ్లు, చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు, టిఆర్ఎస్ నాయకులు జలేందర్, చందు, నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కుటుంబ నియంత పాలనకు చరమగీతం పాడాలి

**- బిజెపి రాష్ట్ర నాయుకుడు సునీల్‌రెడ్డి**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే కెసిఆర్ తన కుటుంబానికి పదవులు ఇచ్చుకుంటూ నియంతలా పాలిస్తున్నాడని నియంతపాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా మంగళవారం 3వ రోజు మహాదేవపూర్ మండల కే ంద్రంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడటానికి ప్రజల్లో చైతన్యం తీసుకరావటానికి ఈప్రజా చైతన్యయాత్రను ప్రారంభించటం జరిగిందన్నారు. మంథని నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీదర్‌బాబు ఈప్రాంతానికి చేసింది ఏమిలేదన్నారు. మహాదేవపూర్‌లో దయాలిసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పిన నాయకులు ఎందుకు పట్టించుకోవటం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నేటికి పరిహారం అందలేదన్నారు. అదేవిధంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పాలకులు మరిచిపోయారన్నారు. డబుల్ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ది చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు అవకాశం ఇవ్వాలన్నారు.

**రాష్ట్రసాధనకోసం తమ జీవితాలను త్యాగం చేశాం**

**- మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి**

తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమ సమయంలో మంథని ప్రాంతంలో ఉన్న సమైఖ్యరాష్ట్ర మంత్రి శ్రీదర్‌బాబు ఉద్యమాన్ని అణిచివేసేవిదంగా ఎన్ని చర్యలు చేపట్టినను తాము తమ కుటుంబసభ్యులు బెదరకుండా కార్యకర్తలకు అండగా నిలిచి గ్రామగ్రామాన అనాటి ఉద్యమ పార్టీని నిలబెట్టామని మాజీ



ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి అన్నారు. ప్రజాచైతన్య యాత్రలో బాగంగా 3వ రోజు ఆయన సునీల్‌రెడ్డితో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉద్యమ సమయంలో తమకుటుంబ సభ్యులు పోలీసు లాఠీ దెబ్బలు తిన్నామని జైలుకు వెళ్లామని తమ కుమారుడు సునీల్‌రెడ్డి ఆమెరికాలో పెద్ద ఉద్యోగాన్ని వదులుకుని తెలంగాణ సాధనకోసం మంథనిలో ఉద్యయం చేశాడని ఆయన అన్నారు. కెసిఆర్ ఎన్నికల సమయంలో ఉద్యమ ద్రోహులను పార్టీలోకి తీసుకుని వారికి టికెట్ ఇచ్చి పదవులు అప్పగించాడన్నారు. తమ కుటుంబానికి కెసిఆర్ తీరని ద్రోహం చేశాడన్నారు. ప్రజలు కెసిఆర్ మోసాన్ని గుర్తుంచుకోవాలని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపయ్య, నాయకులు శ్రీమన్నారాయణ, ఎరుకల గణపతి, పోతరవేన క్రాంతికుమార్, చిలువేరి సతీష్, నాంపల్లి రమేష్, మల్క మోహన్, బొమ్మన బాస్కర్‌రెడ్డితో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సోమేశ్వర కొండకు మహర్దశ

**- ఎమ్మెల్యే సహకారంతో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.10కోట్ల నిధులు మంజూరు**

**- నెరవేరిన దశాబ్దాల కళ**

**- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు, గ్రామస్థులు, భక్తులు**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రసిద్ది గాంచిన శ్రీ కనకసోమేశ్వర కొండకు మహర్దశ రానుంది. దశాబ్దాల నుండి ప్రజల భక్తుల కోరిక ఘాట్ రోడ్ నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ నుండి రూ.10కోట్ల నిధులు మంజూరైనట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళవారం తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర రహదారుల భవనశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి శంఖుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిధుల మంజూరుకి కృషి చేసిన సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత, మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతా...**

**ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాను. మల్లాపూర్ మండల గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజల, భక్తుల సౌకర్యార్థం మండల కేంద్రంలో ప్రసిద్ది గాంచిన శ్రీకనక సోమేశ్వర స్వామి కొండపై ఘాట్‌రోడ్ నిర్మాణానికి రూ.10కోట్ల నిధులు మంజూరయ్యాయి. మరిన్ని నిధులను కేటాయించి శ్రీ కనకసోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.

# సిఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో బీరుసాని గ్రామాన్ని వెల్గటూర్ మండలం కలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం బీరుసాని గ్రామంలో కులాలకు,పార్టీలకు అతీతంగా గ్రామ పంచాయతీ వద్దకు తరలివచ్చి సంబరాలు నిర్వహించారు.సిఎం కెసిఆర్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.టపానులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.బీరుసాని గ్రామాన్ని దగ్గరలో గల వెల్గటూర్ మండలంలో కలపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సర్పంచ్ కారుకూరి రాధా సత్తయ్య మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.బీరుసాని గ్రామస్తుల కలను నెరవేర్చిన మంత్రికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.దూరభారం తగ్గడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల సత్తయ్య,వార్డు సభ్యులు లక్ష్మి లచ్చయ్య,పద్మ శంకరయ్య,మానస తిరుపతి, రామస్వామి, జయ శంకర్,మమతసత్తయ్య,నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య, లస్మయ్య, రాయయ్య, మల్లేష్, భూమయ్య, గంగాధర్, వెంకయ్య, మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**పేదవర్గాలకు అన్నదానం చేయటంలో**

# ఆత్మసంతృప్తి ఉంటుంది

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**



**మంథని - ప్రభాతవార్త:** పేదవర్గాల వారికి అన్నదానం చేయటం అదేవిధంగా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడంలో తనకు ఎంతో ఆత్మసంతృప్తి ఉంటుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజగృహాలో ఆయన నిత్య భోజనశాలను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల వద్దకు సమస్యలు చెప్పుకోవటానికి సుదూర ప్రాంతాల నుండి ఎంతోమంది వస్తుంటారని తమ వద్దకు వచ్చేవారు ఎవరూ ఆకలితో ఉండకూడదని అందుకోసమే పుట్ట లింగమ్మ ట్రస్టు ఆద్వర్యంలో నిత్య భోజనశాలను ప్రారంభించామని ఆయన అన్నారు. గతంలో ఇక్కడి పాలకులను కలవటానికి వచ్చే పేదలు గంటల తరబడి నాయకుల కోసం తిండితిప్పలు లేకుండా ఎదురుచూడాలి ్సన పరిస్థితి ఉండేదని ఆయన అన్నారు. పాలకుల వద్దకు వచ్చే వారు ఆకలితో ఇబ్బందులు పడకూడదని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన నివాసంలో భోజన వసతి కల్పించటం జరిగిందన్నారు. ప్రస్తుతం తనను కలవటానికి వచ్చే వారు ఆకలితో నిరీక్షించకూడదని ఆకలి తెలిసిన వ్యక్తిగా తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన అన్నారు. పుట్ట లింగమ్మట్రస్టు ఆధ్వర ్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం ఇకనుండి రాజగృహా నుండే సరఫరా అవుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే పేద బిడ్డలతో పాటు రాజగృహాకు వచ్చే వారికి మధ్యాహ్న భోజనం అందించటం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఎవరెన్ని కుట్రలు చేసిన వెనుకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. ఈ కార ్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర బడ్జెట్

**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్‌లో మరొకసారి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మొత్తం బడ్జెట్ 2,90396 కోట్లలో కేవలం 19093 కోట్ల కేటాయింపులు (6.57శాతం) కి మాత్రమే పరిమితి చేయడం విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి అర్థమవుతుంది అన్నారు. పాఠశాల విద్యాశాఖకు కేవలం 16092 కోట్లు(5.54 శాతం), ఉన్నత విద్యకు 3001 కోట్లు (1 శాతం) కేటాయించారని తెలిపారు. మొత్తం బడ్జెట్ 2,90,396 కోట్లలో కనీసం 10 శాతం నిధులు కూడా కేటాయించలేదని దీనితో విద్యారంగం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఏరకంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. ఉన్నతవిద్యకు సంబంధించి 3001 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి దానిలో 500 కోట్లు విశ్వవిద్యాలయాల్లోని మౌళిక వసతుల కల్పన కోసం కేటాయించడం జరిగిందన్నారు. తద్వారా ఉన్నత విద్యలో కూడా నామమాత్ర కేటాయింపులేనని అర్థమవుతుందన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు యూనివర్సిటీలో ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా సరిపోలేదని నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమల్లోకి తెస్తామని చెప్పిన మన ఊరు- మన బడి పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం పోయిన సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఆ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేయలేదన్నారు. దీనివల్ల ఆ పథకం



అమలుకు పూర్తిగా నోచుకోలేదన్నారు. దానికి సంబంధించిన రెండవ దఫా కేటాయింపులైన ఈసారి బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. గత సంవత్సరం కేటాయింపులకంటే ఈ బడ్జెట్‌లో నిధులు ఎక్కువ అనిపించినా మొత్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు, విశ్వ విద్యాలయాల అభివృద్ధి గురుకులాల అభివృద్ధి, మన ఊరి మన బడిలాంటి ముఖ్య పథకాల అమలుకు ఈ నిధులు ఏమాత్రం సరిపోవని, ప్రభుత్వం కేటాయించిన అరకొర నిధులతో విద్యారంగం మరింత బలహీనపడుతుందన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్‌పై పున: సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, నాయకులు హేమంత్, ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.




**జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని బసంతనగర్ ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4న హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ క్రికెట్ పోటీల ఎంపికలో భాగంగా పాఠశాలకు చెందిన భూపేందర్ సింగ్, తనయ్, భార్గవ్, హేమంత్ రాజ్ తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 17 నుంచి 19 వరకు తమిళనాడులో జరుగనున్న పోటీలకు వీరు హాజరు కానున్నారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ మహేంద్రన్, కోచ్ క్రిష్ణమూర్తి సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు రైతులకు అవగాహన

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో నేడు ఆయిల్ పామ్ పంట సాగు, పంటల మీద ప్రభుత్వం ఇస్తున్న రాయితీలపై జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, ఉద్యాన వన శాఖ అధికారి జగన్మోహన్ రైతులకు అవగాహన కల్పిస్తారని మండల వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.

# ఈజీఎస్ పనులపై సమీక్ష

రుద్రంగి, ప్రభాతవార్త : రుద్రంగి మండల కేంద్రంలో ఈజీఎస్ పనులపై ఎంపీపీ గంగం స్వరూపారాణి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షులు చిన్న భూమయ్య, రుద్రంగి మండల సమస్త పంచాయతీ కార్యదర్శులతో, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఎండాకాలం మొదలవుతున్నందున ఎక్కడా నీటి కొరత రాకుండా చూడాలని, ముందుగానే ఎక్కడెక్కడ నీటి సమస్య వస్తుందో గుర్తించాలన్నారు. అలాగే పల్లె ప్రగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిడివో శంకర్ నాయక్, ఎంపివో సుధాకర్ పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం జోగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్శరాములు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి కిరాణా షాప్ దుకాణ యజమానులు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే అనారోగ్యం పాలవుతారని, క్యాన్సర్ వ్యాధి సోకే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. పంచాయతీ కార్యదర్శి కవిత ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే జరిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కిరాణా దుకాణం యజమానులు పాల్గొన్నారు.



## సెస్ ప్రతినిధుల ఎన్నిక



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ సెస్ ఒకటవ ప్రతినిధిగా బండి శ్రావణ్, రెండవ ప్రతినిధిగా సంపునూరి దశరథం ను ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపల్లి గంగాధర్, నాయకులు బైరగోని రమేష్, దేవయ్య, మల్లారెడ్డి, దేవరాజు, ప్రవీణ్, దేవయ్య, పర్శరాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాస్తారోక చేసిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

మంగపేట రూరల్ ప్రభాతవార్త: ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేక ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజుపేట రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని రాజుపేట ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేరని, అదేవిధంగా రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో 90 మంది పైగా విద్యార్థులు ఉంటారు కానీ అందులో ఉపాధ్యాయులు ఒకరు, ఇద్దరు ప్రధాన ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఒక ఉపాధ్యాయులు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధన చేయడమైన పరిస్థితి ఉంది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో ఎన్నోసార్లు అధికారులకు తెలియజేశాం కానీ ఇప్పటివరకు విద్యార్థుల సమస్య పరిష్కారం కాలేదు మార్చిలో 10వ తరగతి పీరక్షలు ఉన్నాయి కానీ అధికారులు విద్యార్థులకు ఎటువంటి సమస్య పరిష్కారాన్ని చూపించలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేరాజ్ ఖాన్, కీర్తి వరుణ్, రాకేష్, సిద్ధూ, హేమంత్, పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం అటవీశాఖ కార్యాలయం ముట్టడి

మంగపేట ఫిబ్రవరి7, ప్రభాతవార్త మంగపేట మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయాన్ని మంగళవారం శనిగకుంట గ్రామస్తులు ముట్టడించారు. త్రాగు నీటి కోసం పట్టా భూముల్లో భోరు వేయించు కుంటుంటే ఆదివాసీ గిరిజనులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. దీనితో ఆగ్రహించిన ఆదివాసీ గిరినులు మంగళవారం మండల కేంద్రంలో ఉన్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. మంగపేట మండలంలోని నర్సి ంహసాగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని శనిగకుంటలో ఆదివాసీ గిరిజనులు తమ పట్టా భూమిలో త్రాగునీటి కోసం భోరు పనులను చేయిస్తున్నారు అయితే సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకుని అటవీ భూముల్లో భోరు వేస్తున్నారని పనులను అడ్డుకున్నారు. దీనితో ఆగ్రహించిన గ్రామస్తులు మండల కేంద్రంలో ఉన్న ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. డిప్యూటీ రేంజ్ అధికారి షకీల్‌పాషాను నిలదీశారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ఈసందర్భంగా ఆదివాసీ గిరిజన నాయకులు మాట్లాడుతూ గత



సంవత్సరం మాగ్రామం అగ్నికి ఆహుతైన శనిగకుంట గ్రామంలో సుమారు 41ఇళ్ళు కాలి బూడిదైనాయని ఆసమయంలో కట్టుబట్టతో మిగిలారని ఆకుటుంబాలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణా ఆంధ్రప్రదేశ్ ఆరాష్ట్రాల నుండి వచ్చి ఆర్ధిక సహాయంతో పాటు బట్టలు, నిత్యవసర వస్తువులు, బియ్యం అందజేసి ఆదుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత దశాబ్దాకాలంగా గ్రామంలో త్రాగునీటి వసతులు లేక ప్రజలతో పాటు పశువులకు కూడా నీళ్ళు అందని పరిస్థితి నెలకొందని ఈవిషయాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యావతి రాథోడ్ ఏటూర్‌నాగారం ఐటిడిఏ నుండి రూపాయలు 3.5లక్షలు త్రాగు నీటికి మంజూరు చేశారు. సక్రమంగా నీళ్ళు అందక పోవడంతో అదే క్రమంలో మరో భోరు వేయడానికి కొందరు దాతల సహకారంతో ఇదే గ్రామానికి చెందిన తోలెం వెంకయ్య పట్టా భూమిలో భోరు వేపిస్తున్న క్రమంలో అటవీశాఖ అధికారులు సోమవారం రాత్రి వేళ గ్రామానికి చేరుకుని భోరు వేయ వద్దని ఇది అటవీశాఖ భూమి అని పనులను నిలిపి వేశారు. మారు మూల గ్రామాల్లో త్రాగునీరు కూడా దొరకక ఇబ్బ ందులు పడుతుంటే తమ స్వంత భూముల్లో భోరు వేసుకుంటుంటే అధికారులు అటవీశాఖకు సంబందించి భూమి అనడం సరైంది కాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై బిజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి క్రిష్ణ అటవీశాఖ కార్యాలయానికి చేరుకుని అధికారులను నిలదీశారు. గిరిజనులకు త్రాగటానికి త్రాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ఇంత ధారుణమన్నారు అధికారులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ వద్దని ఆయన హెచ్చరించారు.

## పేదల సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

చందుర్తి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అలాగే మహిళా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. మహిళల బ్యాంకు రుణాలకు అధిక వడ్డీతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల రుణమాఫీపై స్పష్టత లేదని అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు లాభం చేకూరే విధంగా లేదన్నారు.

## మంత్రి ఆశీర్వాదం తీసుకున్న బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు

తంగళపల్లి, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు బొంగరం జనార్ధన్‌రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా మంత్రి కేటిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. మంగళవారం హైదరాబాదులో మంత్రి కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ జనార్ధన్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీబద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టు కొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.



## గ్రామీణ వైద్యం, గాలిలో దీపం

**-సమయపాలన పాటించని వైద్యాధికారులు, సిబ్బంది**

**-ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం**

**-జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పీవో సార్లు దృష్టి పెట్టాలి**

కన్నాయిగూడెం ప్రభాతవార్త: ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గల ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాల వద్ద రోగులు వైద్య అధికారుల కోసం పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం వద్ద సోమవారం ఉదయం 11:25 గంటల సమయం అయినప్పటికీ వైద్య కేంద్రంలో వైద్యాధికారితో పాటు కనీసం వైద్య సిబ్బంది కూడా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**-సమయపాలన పాటించని వైద్యాధికారులు, సిబ్బంది**

ఏజెన్సీ ప్రాంతంలో ఆరోగ్య ఉపకేంద్రంలో 11 గంటలు కావస్తున్నా వైద్య సిబ్బంది ఒకరు కూడా విధులకు హాజరు కాలేదంటే ఏజెన్సీలో ఉన్న మారుమూల ప్రాంతంలో వైద్య కేంద్రాల పరిస్థితి ఎలా ఉంటుందో వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడం వల్ల గ్రామాలలో రోగులు పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు. చేసేదిలేక తప్పనిసరి పరిస్థితుల వలన ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా విధుల నిర్వహణ ఉందని, పలు సందర్భాల్లో ప్రజలు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేస్తున్నప్పటికీ వైద్యాధికారులు, సిబ్బందిలో మార్పు రావడంలో లేదని చెప్పవచ్చు.

**-ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వైద్య పరిస్థితులు మెరుగు పడాలంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కంతనపల్లి ప్రాంత ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వైద్య ఉన్నత అధికారుల పర్యవేక్షణతో జిల్లాలో వైద్యాధికారి అందుబాటులో ఉన్నప్పటికీ వైద్య అధికారుల తీరు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని, పర్యవేక్షణ లోపించిందని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికి మారుమూల ప్రాంతాల్లో గల గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అంతంతమాత్రంగా అందిస్తున్నారు. ప్రభుత్వ వైద్యం అందించడంలో అధికారుల మొండివైఖరి, నిర్లక్ష్యాన్ని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు. వైద్యాధికారులు, సిబ్బందిలో మార్పు రానంత వరకు సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగానే మిగిల్చిందని చెప్పవచ్చు.

**-కలెక్టరు సారు దృష్టి పెట్టాలి**

జిల్లాలో మెరుగైన వైద్య సేవలు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రజా వైద్య విధానంపై కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కంతనపల్లి ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిసి సంఘ నాయకులు



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను మంగళవారం బిసి సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్క రించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం, రాయికల్ మండలం అధ్యక్షుడు బండారి సాయిరాజ్‌గౌడ్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల్ల సతీష్, బిసి సంక్షేమ సంఘం సారంగాపూర్ మండల అధ్యక్షులు బాస నాగేంధర్, బిసి నాయకులు తిరుపురం శ్రావణ్ కుమార్, జంగిలి వేణుగోపాల్, గోలి శ్రీనివాస్, అలిశెట్టి ఈశ్వరయ్య, పలగాని మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పొందేందుకు పోరాటాలు ఉధృతం చేస్తాం

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*




చట్ట సభల్లో వెనుకబడిన వర్గాల వారికి రాజ్యంగం ద్వారా రిజర్వేషన్లు పొందేందుకు పోరాటాలు ఉధృతం చేస్తామని జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారాయణ , జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి హనుమంతులు పేర్కొన్నారు. మంగళవారం రాజ్యసభ సభ్యులు జాతీయ బిసి సంక్షత్ర సంఘం అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య ఛలో ఢిల్లీ కార్యక్రమాలలో పాల్గొనేందుకు పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలు దేరారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడారు. బిసి జనగణన చేపట్టాలని, కేంద్ర ప్రబుత్వంలో బిసిల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీపై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలిపారు. బిసిలపై క్రిమి లేయర్ ఎత్తివేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకోవడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో బలైన బిసి ఉద్యమాల నిర్మాణం జరిగిందని, బిసి ఉద్యమాలు బలోపేతం చేసే దిశలో పలువురు బిసి నాయకులతో ఢిల్లీకి వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దాసరి హనుమంతు, కట్ట నరేందర్, జెట్టి సతీష్, శ్రీనివాస్ గౌడ్, సాగర్, శ్రీనివాస్, స్వరూప, శ్రావణ్, రాకేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఏఎల్‌పి జీయంకు సన్మానం

*రామగిరి,ఫిబ్రవరి07, ప్రభాతవార్త*



రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు నూతన జనరల్ మేనేజర్‌గా కొప్పుల వెంకటేశ్వర్లు ఇటీవలే బాధ్య తలను స్వీకరించిన విషయం విధితమే కాగా ఐఎఫ్టియూ ఆధ్వర్యంలో సన్మానించారు. మంగళవారం ఏఎల్‌పి నూతన జీయంను ఆయన కార్యలయంలో ఐఎఫ్టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో కలిసిన నాయకులు జీయంను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్జీ3 కార్యదర్శి సుద్దాల మనోజ్, నారాయణలున్నారు.

## ఎంఎంసి నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

కమాన్‌పూర్ ఎంఎంసి నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా నియమితులైన దాసరి రాజలింగు, గుర్రం లక్ష్మి మల్లుకు బిఆర్ఎస్ పార్టీ కమాన్‌పూర్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ మంగళవారం పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట దండె రమేష్ ఠాకూర్, ఐట్ల పవన్ కల్యాణ్, మబ్బు హరిక్రిష్ణ, సాన సురేష్ తదితరులున్నారు.

## నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ముత్యాల శంకర్ ఎన్నిక

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



యైటింక్లయిన్‌కాలనీ నాయీ బ్రహ్మణ సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. నూతన అధ్యక్షునిగా ముత్యాల శంకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా ఎనగందుల కొమురయ్య, ప్రధాన కార్య దర్శిగా మేడిపల్లి తిరుపతిలను యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు. తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల బాంధవులకు ముత్యాల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కామెర్లపై కొనసాగిన సర్వే

*రామగిరి,ఫిబ్రవరి07, ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో గత మూడు రోజులుగా (ఆదివారం,సోమవారం,మంగళవారం) బేగంపేట్ వైద్యాబృందం సభ్యులు ఆధ్వర్యంలో కామెర్లపై సర్వే కొనసాగిందని వైద్యాధికారి ప్రదీప్ తెలిపారు. ఈక్రమంలో అన్ని గ్రామాల్లో సర్వేను తమ సిబ్బందితో నిర్వహించగా ఆయా గ్రామాల్లో మొత్తం 24మంది పచ్చకామెర్ల (జాండీస్) బారిన పడినట్టు గుర్తించామని తెలిపారు. అయితే ఇటీవలే వీరందరూ వివిధ ప్రైయివేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవడంతో వారు కోలుకున్నట్టు గుర్తించినట్టు వైద్యాధికారి తెలిపారు. అదే విధంగా తదితర వారి రక్తనమూనాలను సేకరించి ప్రభుత్వ ఆసుపత్రిలో టెస్టులు నిర్వహిచగా వారికి ప్రసుత్తం కామెర్లు (జాండీస్) లేదని నిర్ధారనైందని తెలిపారు. ఎవరికైన తదితర ఆరోగ్యా సమస్యలు వస్తే తమ ప్రభుత్వ ఆసుపత్రిలోకి వచ్చి సంప్రదించాలని కోరారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో తమ వైద్యాబృందం ఆధ్వర్యంలో నిరంతరంగా ప్రజల ఆరోగ్యల పట్ల సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## తోట అనసూయ ఇంట్లో భోజనం చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిర్వహించిన భారత్ జోడో యాత్రకు ప్రజల్లో వచ్చిన స్పందనతో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం కొనసాగుతుంది. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సోమవారం 31, 50వ డివిజన్లలో పాదయాత్ర చేసి ప్రజలను కలుసుకొని రాత్రి 31వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట అనసూయతో కలిసి వారి ఇంటి వద్దే భోజనం చేశారు. రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ వెంట ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్‌తోపాటు తోట వేణు, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎం.రవికుమార్, గాదం విజయానంద్, స్వప్న, గడ్డం శేఖర్, తిప్పారపు శ్రీనివాస్ తదితరులున్నారు.




## అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరించడం తగదు

### - బిజెపి నాయకుడు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



శ్రీఅలివేలు మంగ పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి శోభయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని బిజెపి నాయకుడు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పెద్దపల్లి పట్టణం పెద్ద కల్వల క్యాంప్ కొత్త కలెక్టరేట్ వద్ద గల శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం పట్టణంలోని కమాన్ చౌరస్తా నుంచి స్వామి వారి శోభయాత్ర నిర్వహించినం సందర్భంగా అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు శోభయాత్రను అడ్డుకోవడానికి బిజెపి పక్షాన తీవ్రంగా ఖండించారు. స్వామివారి శోభయాత్ర పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయని సురేష్ రెడ్డి విమర్శించారు. పోలీసులు మత సామరస్యం కాపాడాల్సి ందిపోయి అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం తగదని అన్నారు. భవిష్యత్‌లో అధికార పార్టీ వారు కానీ, పోలీసులు కానీ హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని, ఎలాంటి పోరాటాలు చేయడానికైనా బిజెపి పక్షాన సిద్ధమని హెచ్చరించారు.

## నేడు ముస్త్యాలలో కంటివెలుగు కార్యక్రమం

*రామగిరి, ఫిబ్రవరి07, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండోవిడత కంటి వెలుగు ప్రత్యేక శిబిరం నేడు బుధవారం మండలంలోని ముస్త్యాల గ్రామంలోని పంచాయితీ కార్యలయంలో నిర్వహిచడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయితీ కార్యదర్శి పరుశురాం మంగళవారం ప్రకటనలో కోరారు. అదే విధంగా ఈశిబిరంకు వచ్చే 18సంవత్సరాలపైబడిన ప్రజలందరూ వారి ఆధార్‌కార్డుతో పాటు, ఫోన్ నెంబర్ వెంట తీసుకురావాలన్నారు. శిబిరంలో వైద్యా పరీక్షల ఆఆనంతరం అవసరం ఉన్న వారికి కళ్లద్దాలను పంపిణీ వైద్యులు చేయడం జరుగుతుందన్నారు. ఈసదవకాశంను ప్రజలందరూ వినియోగించు కోవాలన్నారు. అదే విధంగా శనివారం, ఆదివారం మినహాయించి 14వరకు శిబిరం బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ముస్తాబవుతున్న ముత్తారం తహాశీల్దార్ కార్యాలయం

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం రంగు రంగు లతో ముస్తా బవుతుంది. తహాశీల్దార్ కార్యాలయంలో గత కొన్నేళ్లుగా అనేక సమస్యలు తలెత్తడంతో అందులో పని చేసే రెవెన్యూ సిబ్బంది, రెవెన్యూ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. కనీసం మూత్రశాలలు కూడా లేకపోవడంతో రెవెన్యూ సిబ్బందితోపాటు ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఇటీవల తహాశీల్దార్ కార్యాలయ మరమ్మత్తుల కోసం నిధుల కేటాయింపు కాగా పనులను చేపడుతున్నారు. ఇటీవల ముత్తారం తహాశీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.వరంధన్ పనులను ప్రత్యేక్షంగా పర్యవేక్షిస్తున్నారు. కార్యాలయంలో అదనపు గదులు నిర్మించడంతోపాటు టాయిలెట్స్, మరుగుదొడ్లు నిర్మించారు. అంతేగాకుండా కార్యాలయానికి రంగులు వేయించారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తహాశీల్దార్ కార్యాలయానికి మరమ్మత్తులు చేయిస్తూ, ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్న తహాశీల్దార్ కె.వరంధన్‌కు ప్రజలు, రెవెన్యూ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ కెమెరాలను అమర్చిన ఆదిలాబాద్ డీఎస్పీ

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని బహదూర్‌పూర్ గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలను డీఎస్పీ ఉమేందర్ అమర్చారు. దొంగల బెడద చాలా ఉండడం వల్ల ప్రతి గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలు అమర్చాలని డీఎస్పీ అన్నారు. వీరి వెంట జైనథ్ సీఐ కోల నరేష్‌కుమార్, ఎస్సై పెర్సిస్ బిట్ల, ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, గ్రామ సర్పంచ్ రాధిక సాయినాథ్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిది

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



బహుజన సమాజ హితం కోసం తన నలుగురు బిడ్డలను త్యాగం చేసిన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కాలే శివాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ముందుగా పలువురు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు దత్త, బీఎస్పీ నాయకులు శివాజీ, వంచిత్ బహుజన ఆఘాడి పార్టీ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే బాబా సాహెబ్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు ఉత్తం, భారతీయ బౌద్ధ మహాసభ, నాయకులు కామరాజ్, దమ్మ చక్ర యూత్ అధ్యక్షులు సునీల్, నాయకులు రజనీకాంత్, రాజవర్ధన్, భాస్కర్, అతిష్, భారత్, గజానంద్, బాబు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ

### -జిల్లా ముఖ్యమైన అంశాలపై చర్చించిన ఇరువురు అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మంగళవారం స్థానిక కలెక్టర్ ముఖ్య కార్యాలయంలో నూతనంగా జిల్లాకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఇరువురు అధికారులు శాంతిభద్రతలపై, జిల్లాలో ఉన్న ప్రస్తుత పరిస్థితులపై జిల్లా ఎస్పీ కలెక్టర్‌కు తెలియజేశారు. ఈసంవత్సరం ఆదిలాబాద్ జిల్లా అత్యంత సురక్షితమైన జిల్లాలలో దేశంలోనే ఐదవ స్థానాన్ని పొంది, రాష్ట్రంలో మొదటి స్థానాన్ని పొందిందని తెలియజేస్తూ జిల్లా ప్రజలు సురక్షితంగా, ఎటువంటి సమస్యలకైనా పోలీసులను ఆశ్రయించవచ్చని నమ్మకంతో, ప్రశాంత వాతావరణంలో ఉన్నారని తెలియజేశారు.



## ఎంపీపీ ఆధ్వర్యంలో గ్రామ సభ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ పంద్రాలత అధ్యక్షతన ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు (పీజేఆర్) ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ అనుబంధ ప్రణాళికను తయారు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేసే పనుల వివరాలను, గ్రామ అభివృద్ధి ప్రణాళికపై ప్రజల అభిప్రాయంతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రాలత, ఉప సర్పంచ్ పార్వతి, వార్డు సభ్యులు, గ్రామ పటేళ్లు, పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం, ఆశావర్కర్లు, విద్యుత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవలతో గుర్తింపు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



సామాజిక సేవలతోనే గుర్తింపు వచ్చిందని దుర్గం ట్రస్టు చైర్మన్ దుర్గం శేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాలనాధికారి సిక్తా పట్నాయక్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న దుర్గం శేఖర్‌ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దుర్గం శేఖర్ చేస్తున్న మంచి సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం కావాలని, ఇలాంటి మంచి సేవలు ఇంకా ఎన్నో చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షుడు శివాజీ సర్కాలే భీమ్ ఆర్మీ, ఖానాపూర్ అధ్యక్షుడు పారత్వగ్ దత్త భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడు ఉత్తం, దళిత సంఘాల నాయకులు శివాజీ కాలే కాంరాజ వాఘ్మారే, సావంత్ రాజవర్ధన్ శివాజీ పవర్ రజినీకాంత్, గైక్వాడ్ భావాలే, చంద్రసేన్, రజింకాత్ పాల్గొన్నారు.

## రామాబాయి త్యాగం మరువనిది

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రామాబాయి అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా తలమడుగు మండల కేంద్రంలో గల బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు గొంటి ముక్కుల ప్రేమేందర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. అంబేద్కర్ సాధించిన విజయాల వెనుక రామాబాయి శ్రమ, పట్టుదల ఎంతో ఉంది. అంబేద్కర్‌కు మానసికంగా, ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచిన రామాబాయి జీవితంలో ఎన్నో రకాల కష్టాలను ఎదుర్కొని జీవితాంతం అంబేద్కర్ లక్ష్య సాధన కోసం పోరాడిన మహనీయులురాలు, తన త్యాగాల పునాదుల మీద అంబేద్కర్‌ను ఒక మెను పర్వతంగా నిలబెట్టడం జరిగింది. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్, సెనిగరపు రాములు, వంశీ, అనిల్, వినోద్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## ఉట్నూర్ నూతన డీఎస్పీకి సన్మానం

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ డీఎస్పీగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ నాగేందర్‌ను ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఆర్టీఐ మండల ప్రధాన కార్యదర్శి రవికిరణ్ జాదవ్, సహాయ కార్యదర్శి సల ఒద్దిన్‌తో కలిసి ఆర్టీఐ మండల అధ్యక్షులు బాబా శ్యామ్ టైగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా ఉట్నూర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు శాఖ నుంచి పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వెంకటేష్ సొహైల్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన నవజాతి శిశువులను గుర్తించాలి

### -ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ

తలమడుగు, ప్రభాతవార్త:



బలహీన నవజాత శిశువులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జె. విజయ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మండలంలోని బరంపూర్, తలమడుగు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు ఐఎల్‌ఏ శిక్షణ అందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో వారు మాట్లాడారు. శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. చిన్నారులకు అదనపు ఆహారం వయసుకు తగ్గ మార్పు, నవజాత శిశువులను ఎలా సంరక్షించాలని అంశాలపై టీచర్లకు వివరించారు. ఈ శిక్షణలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, అన్నపూర్ణ, ఎం.సుజాత, అంగన్‌వాడీ టీచర్లు శోభరాణి, మంజుల, విజయ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను అగ్రభాగాన నిలపాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పల్లె ప్రగతి, బ్యాంక్ లింకేజీ, ఉపాధి హామీ, తదితర అంశాలతో ప్రగతి సాధించిన జిల్లాను అగ్రభాగాన నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పల్లె ప్రగతిపై జిల్లా, మండలాల సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అధికారులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

# పంగిడిమాదరలో భారి అగ్ని ప్రమాదం

తిర్యాని,ప్రభాతవార్త:

తిర్యాని మండలంలోని పంగిడిమాదర పంచాయితీలోని సల్పలగూడ గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన భారి అగ్ని ప్రమాదంలో ఆరు ఇండ్లు దగ్ధం కాగా రూ.25లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికుల, బాధితుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి సల్పలగూడ గ్రామంలో గ్రామస్థులు అందరూ నిద్రిస్తున్న సమయంలో ఆత్రం ప్రభు, ఆత్రం బల్లార్షా, పెంద్రం లక్ష్మణ్, పెంద్రం జైవంత్‌రావు, ఆత్రం గిర్జుబాయి ఇండ్ల నుండి భారి ఎత్తున మంటలు ఎగిసి పడుతున్నాయి. వారి ఇంటి సమీపంలో ఉన్న మాజి సర్పంచ్ కొర్కెట రాధబాయి బయటకు వచ్చి ఈ మంటలను చూసి పెద్దగా కేకలు వేయడంతో ఆ ఇండ్లలోని వారందరూ ఇండ్ల నుండి బయటకు పరుగులు తీశారు. స్థానికులు



సహయ చర్యలు చేపట్టలేనంతగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో ఆత్రం ప్రభు, ఆత్రం బల్లార్షా, పెంద్రం జైవంత్‌రావు, ఆత్రం గిర్జుబాయిల ఇండ్లతో పాటు పెంద్రం లక్ష్మణ్‌కు చెందిన రెండు మొత్తం ఆరు పెంకుటిల్లు కాలి బూడిద అయ్యాయి. కేవలం కట్టుబట్టలతోనే బాధితులు ఇండ్ల నుండి బయటకు పరుగులు తీయడంతో బాధితులు పూర్తి నిర్వాసితులు అయ్యారు, ఇండ్లలోని అన్ని వస్తువులతో పాటు పట్టా పాసు పుస్తకాలు, పలు ధృవీకరణ పత్రాలు అన్ని అగ్నికి ఆహుతి అయ్యాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా సంఘ టన స్థలాన్ని తిర్యాని ఆర్ఐ మోహన్ సంద ర్శించి పంచానామా నిర్వహించారు. ప్రభు త్వం నుండి అందే పరిహారాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కుమారుడు ఆత్రం వినోద్ కుమార్ బాధితులను పరమార్శించి వారికి రూ.2,500ల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక సర్పంచ్ జంగుతో పాటు స్థానికులు బాధితులకు బియ్యంతో పాటు పప్పు ధాన్యాలను అందజేశారు. కాగా ఈ ప్రమాదానికి విద్యుత్ షాట్‌సర్క్యూటే కారణమని బాధితులు పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం : ఏఎస్పీ

### - ఎడ్‌బిడ్ గ్రామంలో ప్రారంభమైన కుస్తీ పోటీలు

ముధోల్, ప్రభాతవార్త :



నేరాల నియంత్రణలో సీసీకెమెరాల పాత్ర ఎంతో కీలకమని, సీసీ కెమరాలతోనే నేరాలను కట్టడి చేయవచ్చని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటేల్ సుభాష్ అన్నారు. మంగళవారం ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలను అదుపుచేయవచ్చని, నేరస్థులు సీసీకెమెరాలు ఉన్న ప్రదేశాలలో నేరం చేసేందుకు వెనుకడుగు వేస్తారని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. అనంతరం ఎడ్‌బిడ్ గ్రామంలో మల్లన్నదేవుని జాతర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ అభివృద్ధి, ఆలయ కమిటి సభ్యులు నిర్వహించిన కుస్తీ పోటీలను ఏఎస్పీ ప్రారంభించారు. ఈ పోటీల్లో పోటీదారులు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చి కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వర్ణలత దత్తు, ముధోల్ సీఐ వినోద్‌కుమార్, ఎస్సై తిరుపతి, విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల సంరక్షణకు ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత వహించాలి

### - కేజీబీవీ, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :



విద్యార్థినిల సంరక్షణకు ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజు దస్తురాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ ఎలా ఉన్నారని, ఆరోగ్యం, భోజన వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు పలు ప్రశ్నలు అడిగి జవాబులు తెలుసుకున్నారు. తరగతి గదిలోకి వెళ్లి హిందీ సబ్జెక్టులోని పాఠాన్ని చదవమని విద్యార్థినికి చెప్పగా అనర్గలంగా చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినిలతో పలు విషయాలు అడిగి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, పారిశుద్యం పాటించాలని, వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే కడెంలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలన, పెర్కపల్లిలోని కంటివెలుగు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయిల్‌ఫామ్, అంగన్‌వాడీ కేంద్రం, తదితర వాటిని పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ వెంట డిఈవో రవీంధర్‌రెడ్డి, ఎంఆర్‌వో లక్ష్మి, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్ రత్నాకర్, ఎంపిటిసి స్వప్న, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎంపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కలెక్టర్‌కు వినతి

### - ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్

నిర్మల్, ప్రభాతవార్త :

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై అక్రమంగా కేసులు బనాయించారని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ఆరోపించారు. మంగళవారం రోజు అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైదర్ మాట్లాడుతూ రాజకీయపరంగా ఎదుగుతున్న ఆమ్ ఆద్మీపార్టీ తమకు సవాల్‌గా మారుతుందన్న భయంతోనే నరేంద్రమోడీ కేంద్ర రాజకీయ కుట్రలతోనే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఇతర ఆప్ నేతలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌తో అక్రమ కేసులు బనాయించి ఛార్జిషీటు దాఖలు చేయించారని ఆరోపించారు. గవర్నర్లను తమ పావులుగా వాడుకుంటూ దేశంలో 8 రాష్ట్రాలకు పైగా ప్రభుత్వాలను కూలగొట్టారని విమర్శించారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ మేయర్‌గా ఎన్నిక కాకుండా అడ్డుపడుతున్నారని ఎద్దేవచేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు మోహిన్‌ఖాన్, సాజిద్, ముజ్జు, ముస్సబ్, సాయి, వరుణ్‌కుమార్, టబ్రేజ్, అల్తాఫ్, అజ్మత్, అఖిఫ్, షార్జిల్ తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్‌ని కలిసిన జిల్లా బీజేపీ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని వేద కన్వెన్షన్ సెంటర్‌లో 11వేల శక్తికేంద్ర బహిరంగ సభల స్పీకర్ వర్క్‌షాపులో మంగళవారం రోజు జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఇందులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌ని వారు కలుసుకుని పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధానకార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, అప్పాల గణేష్ చక్రవర్తి, హరినాయక్, సట్ల అశోక్, భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు ఆధ్వర్యంలో ఎంఈవోకు సన్మానం

ముధోల్, ప్రభాతవార్త :



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకున్న ముధోల్ మండల ఎంఈవో మైసాజీని సోమవారం ఎస్టీయు ముధోల్ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకోవడం సంతోష కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు టక్కన్ రమేష్, ఉపాధ్యక్షుడు బి.గంగారావు, కార్యదర్శి ఎన్.రామాగౌడ్, మండల అధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రవిజాదవ్, సభ్యులు ఎస్.భూమన్న, సి.హెచ్.గంగాధర్, రత్నాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మల్లన్నదేవుని జాతర ఉత్సవాలు

ముధోల్, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లన్నదేవుని జాతర ఉత్స వాలు కొనసాగు తున్నా రయి. ముధోల్ మండలం లోని ఎడ్‌బిడ్ గ్రామంలో మల్లన్న దేవుని జాతర మూడవ రోజు సోమవారం దేవుని పల్లకి సేవ ఊరేగింపు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మల్లన్న దేవుని జాతరను పురస్కరించుకుని భైంసా నుంచి ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు మల్లన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామపంచాయతీ, ఆలయ కమిటి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితుల అరెస్టు

## ...జిల్లా ఎస్పి సురేష్‌కుమార్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

ఐరన్ సెంట్రింగ్ పలకలు దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం కాగజ్‌నగర్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగతనానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో సిర్పూర్(టి) ఎస్ఐ దీ కొండ రమేష్ తన సిబ్బందితో వెంకట్రావ్‌పేట్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా (టీఎస్ 20టి4464) టాటా ఏసి గోల్డ్ వాహనంను తనిఖీ చేయగా వాహనంలో ఇనుప సెంట్రింగ్ ప్లేట్స్ ఉండడం చూసి అనుమానం వచ్చి నలుగురిని విచారించగా వారు గత ఏడాది నుండి ఇప్పటి వరకు ఇనుప సెంట్రింగ్ ప్లేట్స్‌ను దొంగతనం చేసి దాచినవని వీటికి సంబంధించి సిర్పూర్(టి) పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిందని సెంట్రింగ్ ప్లేట్స్ తమ వద్ద ఉంటే పోలీసులు పట్టుకుంటారనే భయంతో కొన్ని కొన్ని మహారాష్ట్రకు తీసుకెళ్లి అమ్మేందుకు వెళ్తున్న క్రమంలో పోలీసులు నలుగురు నిందితులను పట్టుకుని వారి వద్ద నుండి వాహనం, 105 ఐరన్ సెంట్రిగ్ పేట్స్‌తో పాటు హీరాపూర్ గ్రామ శివారులో సురేష్ పత్తి చేనులో దాచి ఉంచిన 739 సెంట్రల్ ప్లేట్స్‌ను పోలీసులు స్వాధీనం పర్చుకున్నట్లు ఆయన తెలిపారు.



### నిందితులు నేరం చేసే విధానం...

నిందితులు జల్సాలకు అలవాటు పడి వారు చేసే పనుల వల్ల వచ్చే డబ్బులు పరిపోక సులభంగా డబ్బుల సంపాధించాలని ఆలోచించి కొత్తగా నిర్మాణాలు చేసే ప్రదేశాలలో ఐరన్ సెంట్రింగ్ ప్లేట్స్ పడవేసి ఉంటాయి. తొమ్మిది కేసుల్లో ఏ1గా సురేష్ టికెదర్ బెంగాళీ క్యాంప్ సిర్పూర్(టి) ప్రస్తుతం కంసలివాడ సిర్పూర్(టి) డౌనల్‌ఏరియా , ఏ2గా గాడం విష్ణు గొల్ల వాడ సిర్పూర్ (టి), ఏ3గా కార్తిక్ మండల్ విలేజ్ నెం.10 నజ్రుల్‌నగర్ ఈస్‌గాం,, ఏ4గా పల్లవ్ మండల్ విలేజ్ నెం.10 నజ్రుల్‌నగర్ ఈస్‌గాంలపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూ. 6,80,800 విలువ గల 844 ఇనుప సెంట్రింగ్ ప్లేట్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. దొంగతనం కేసులను చేధించి నిందితులను పట్టుకొని దొంగ సొత్తును స్వాధీన పరుచుకోవడంలో ప్రతిభ కనబర్చిన కౌటాల సీఐ బుద్దె స్వామి, ఎస్ఐలు దీ కొండ రమేష్, జి. రాజేష్, అదనపు ఎస్ఐలు, సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఉన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## బౌద్ధ సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం బౌద్ధ సమాజ్ క్యాలెండర్‌ను తహసీల్దార్ ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జనరల్ సెక్రటరి డోంగ్రి సునిల్, బౌద్ధ సమాజ్ మండల కమిటి అధ్యక్షులు జాడి శివరాం, మండల కమిటి జనరల్ సెక్రటరి డోంగ్రి కార్తిక్, ఉపాధ్యాక్షులు పిప్పరి చరందాస్, సోగల వసంత్‌రావు, సభ్యులు గోవర్ధన్, గణేష్ పెరుగు, గణపతి కొండగుర్ల, రాజేష్, కమిటి సభ్యులు,తదిరతులు పాల్గొన్నారు.



## రైతులకు నష్టం లేకుండా పత్తి కొనుగోలు

### జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లాలోని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కనీస మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో మార్కెటింగ్‌శాఖ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, జిన్నింగన మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పక్క రాష్ట్రాలలో చెల్లిస్తున్న విధంగా పత్తి కనీస మద్దతు ధర చెల్లించాలని రైతు సంఘాల ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్‌కు దృష్టికి తీసుకురాగా పత్తి మద్దతు ధరపై గతంలోనే ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు, మిల్లుల యాజమానులు సమన్వయంతో పరసర్పరం సహకరించుకోవాలని, మిల్లర్లు క్యాష్ కటింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజస్వ మండల అధికారి రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, మిల్లు యజమానులు, రైతు సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకోవడం అభినందనీయం

జైనూర్,ప్రభాతవార్త :

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవల పురస్కారం అందుకోవడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కాసందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనూర్ మండల నుండి ఉత్తమ పురస్కారం అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమ్ర తిరుమల, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, ఎంపిడిఓ ప్రభుదయ, ఏపీవో నగేష్, ఎంపిటిసి భగవంత్‌రావు, సర్పంచ్ పార్వతి లక్ష్మణ్, సీనియర్ నాయకుడు అంబాజి రావు, నాయకులు అహ్మద్‌ఖాన్, నరేందర్, ఈవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

జిల్లాలో ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా అపరిష్కృతమైన సమస్యలను శాంతియుత, సామరస్య వాతావరణంలో పరిష్కరించుకోవచ్చని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కె. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో న్యాయశాస్త్ర కోవిదులు, అధికార, అనాధికార ప్రముఖుల సమక్షంలో స్నేహపూరిత వాతావరణంలో ఉభయ పక్షాలకు న్యాయం కోసం లోక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు. చిరకాలంగా కోర్టులందు అపరిష్కృతంగా నిలిచిపోయిన కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కోర్టు వరకు కేసు వెళ్లని పరక్షంలో సదరు పార్టీల వారు తమ యొక్క తగదాను పరిష్కరించవలసినదిగా సంబంధిత మండల న్యాయ సేవా సంస్థ/జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ వార్షికోత్సవం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ పట్టణ క్షేత్ర పాలకుడిగా విరాజలిల్లుతున్న కేస్లాపూర్ ఉత్తర వాహిణి నదీ తీరంలోని 41 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ 12వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎస్టీ జిల్లా కమిటి మెంబర్ గోపాల్ నాయక్, ఆలయ కమిటి సభ్యులు ధర్మపురి వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న, మురళీగౌడ్, గోపాల్ నాయక్, మదు,రాధాకృష్ణచారి, అయ్యగార్లు శిరీష్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతారమాబాయి జయంతి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలోని అంబేద్కర్ భవనంలో మంగళవారం మాతా రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాతా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జనరల్ సెక్రటరి డోంగ్రి సునిల్, బౌద్ధ సమాజ్ మండల కమిటి అధ్యక్షులు జాడి శివరాం, మండల కమిటి జనరల్ సెక్రటరి డోంగ్రి కార్తిక్, ఉపాధ్యాక్షులు పిప్పరి చరందాస్, సోగల వసంత్‌రావు, సభ్యులు గోవర్ధన్, గణేష్ పెరుగు, గణపతి కొండగుర్ల, విలాస్, రాజేష్, కమిటి సభ్యులు,తదిరతులు పాల్గొన్నారు. రమాబాయి మహిళా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

వాంకిడి,ప్రభాతవార్త :



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయిని మహిళలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వాంకిడి జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. మంగళశారం జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన రమాబాయి 125వ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వాంకిడి మండలంలోని మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకొని తమ పిల్లలను బాగా చదివించాలని అప్పుడే ప్రతీ కుటుంబంలో ఒక అంబేద్కర్‌లాంటి వారు తయారు అవుతారని అన్నారు. తమ జాతి మేలు కొరకు అంబేద్కర్ చేసే ప్రతీ పనిలోనూ రమాబాయి సహకరించిందని దాని వల్లనే అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆమె త్యాగం వల్లనే ఈ రోజు అంబేద్కర్ చరిత్ర చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, వాంకిడి సర్పంచ్ తుకారాం, బౌద్ధ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల బౌద్ధ సంఘం అధ్యక్షులు జైరాం ఉప్పరే, మార్కెట్ కమిటి డైరెక్టర్ రోషన్ ఉప్రే, నాయకులు రాజేశ్వర్, అరుణ్, బలవంతరావు. దీపు ఉప్రే, పాండు జాడే, దేవాజి, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మైనార్టీ విద్యా సంస్థల్లో అకాడమిక్ ఆడిట్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి మైనార్టీ హెడ్ ఆఫీస్ నుండి టేమిరీస్ సెక్రటరి ఆదేశాల మేరకు కాగజ్ నగర్‌లోని 2 మైనార్టీ బాలుర స్కూల్, కళాశాలలో మంగళశారం స్టేట్ రిసోర్స్ పర్సన్స్ టీం అకాడమిక్ ఆడిటింగ్ కోసం రావడం జరిగింది. దీంతో భాగంగా ఈ సంవత్సరం జరిగిన విద్యా బోధన, నిర్వహించిన పరీక్ష విధానం పరిశీలించడం జరిగింది. విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను పరిశీలించి రాబోయే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత కోసం తగు సూచనలు ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాళ్లకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్స్ టీం ఆసిపాబాద్ జిల్లా ఆర్ఎల్‌సి గుల్బం శ్రీధర్, రెండు విద్యా సంస్థల యొక్క ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికులకు మొండిచెయి

*జన్నారం, ప్రభాతవార్త*

తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం చివరి బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికులకు మొండిచెయి చూపి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం చాల బాధకరం అని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గం ఆవేదన వ్యక్తం చేసిందని రాష్ట్ర అధ్యక్షులు కల్లెడ భూమయ్య అన్నారు. మన బ్రతుకులు బొంబాయ్, బొగ్గు బావి, దుబాయ్ యేన తెలంగాణ వస్తె విదేశాలలో కార్మికులను వెనక్కు తెప్పించి వారికి ఉపాధి చూపిస్తూ వారి సంక్షేమానికి ప్రత్యేక చట్టం ఏరాంపటు చేస్తామన్న మన ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ ఎలక్షనన మేనిఫెస్టోలో కకూడాఈ 20144 ఆనాడు చెప్పిన మాటలు, ఉత్తి గాలి మాటల లాగా మిగిలి పోయాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరం నడుస్తున్న గల్ఫ్ కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదు, తెలంగాణ రాష్ట్రం వస్తే వలసలు ఆగుతాయి అనుకుంటే, వలసలు రెండింతలు కావడం మా బ్రతుకులు అలాగే వున్నాయి అని అన్నారు. రాజకీయలకు అతీతంగ గల్ఫ్ కార్మికులందరు పాల్గొని ఉద్యమాన్ని స్వదేశం, విదేశాలలో ఉంటూ కూడా బలోపేతం చేశామని, 2014లో అధికారంలోకి రాగానే గల్ఫ్ కార్మికుల కోసం కేరళ తరహాలో రాష్ట్ర ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం 500 కోట్లతో



ప్రత్యేక నిధి కేటాయిస్తాం అని చెప్పారు. కానీ అలా జరగకపోవడం చాలా బాధ కలిగింది. అని అన్నారు. కనీసం జరగబోయే బడ్జెట్ పదుల సవరణలో బిల్లో 500కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మా గల్ఫ్ కార్మికులు పంపే మా నెలసారి జీతాలతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానకు కార్మికుల సొమ్ము వస్తుంది. దాదాపు ఒక్క సంవత్సరానికి 12వేల కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది. మా ఆదాయం నుండి మా గల్ఫ్ కార్మికుల కోసం కేటాయించాలని కోరుతున్నాం. అదే విదంగా ఉపాధి కల్పించేలా వారికోసం సెల్ఫ్ ఎంప్లాయి ద్వారా గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని వారు చరవాణి ద్వార దుబాయ్ నుండి తెలియజేశారు.

# మంచిర్యాల వార్త

## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### -శ్రీరాంపూర్ జియం బి. సంజీవ రెడ్డి

### -ఘనంగా పాఠశాల విద్యార్థుల ఆటల పోటీలు

*నస్పూర్, ప్రభాతవార్త:*



విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో నస్పూర్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలను జియం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక ధారుఢ్యం చేకురుతాయని, ఒత్తిడిని కూడా తట్టుకోగల మానసిక స్థితి కలుగుతుందని తెలిపారు. తప్పనిసరిగా పాఠశాల స్థాయిలో క్రీడలు ఉండాలని, ఇందుకు కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైజిఎం గోవిందరాజు, శ్రీరాంపూర్ ఎస్ఐ మానస, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రపాణి, జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ట్రస్మా లీడర్లు సత్యనారాయణ, రామకృష్ణ, కృష్ణారెడ్డి, సూదం శ్రీనివాస్, భీమయ్య, వంగ సది, కుమార్, దుర్గం మహేందర్, శ్రీనివాస రాజు, కమ్మగోని సమ్మగౌడ్, రెయిన్బో పాఠశాల ప్రిన్సిపాల్ రజని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యకి తక్కువ నిధులు

*రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యకి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడం సిగ్గు చేటు అని, ఈ బడ్జెట్ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులని చదువు నుండి దూరం చేసే కుట్ర అని, విద్యకి, వైద్యా రంగాలకు ప్రభుత్వం చేసిన కేటాయింపులు ఇతర రాష్ట్రాలు చేస్తున్న దానికన్న తక్కువే అన్నారు. పక్క రాష్ట్రాలు విద్యపైన ఆదాయంలో 15శాతాన్ని, వైద్యం పైన 6శాతాన్ని ఖర్చు చేస్తున్నాయి. కానీ మన రాష్ట్రం విద్యపైన మొత్తం ఆదాయంలో 7.3 శాతాన్ని ఖర్చు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకోని విద్యకి రాష్ట్ర ఆదాయంలోని 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. 2018 ఎన్నికల్లో చెప్పిన నిరుద్యోగ భృతి కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి ఉద్యమాలు ఉద్ధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏశ్వంత్, వంశీ, అరవింద్, నిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్థలాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు

*మందమర్రి, ప్రభాతవార్త*



పట్టించుకోని సింగరేణి అధికారులు మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీలో అక్రమ నిర్మాణాలు ఏదేచ్చగా నిర్మిస్తున్న గాని పట్టించుకోని సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది. నిరుపేదలు చిన్న తడకల షెడ్డు వేస్తే దానిని తొలగించేంతవరకు వదలని సెక్యూరిటి సిబ్బంది విపరీతమైన నిర్మాణాలు చేపడుతున్న గాని ఎందుకు మౌనం వహిస్తున్నారు. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి డైరెక్టర్లు

*నస్పూర్, ప్రభాతవార్త*

సింగరేణి డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), ఎన్‌వికె శ్రీనివాస్(ఆపరేషన్స్), శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి మంగళవారం ఇటీవల మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బాదావత్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు శ్రీరాంపూర్ ఏరియాలో భూసెకరణ సంబంధిత అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు.

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### -జిల్లా అభివృద్ధి అధికారి శేషాద్రి

*దండేపల్లి రూరల్, ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధీ హామీ పథకం ద్వారా ఉపాధి పనులు చేపట్టి కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి అధికారులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మ్యాదరిపేట గ్రామంలోని మైనర్ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ డిసిల్టింగ్ పని ప్రదేశాన్ని మండల అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ ప్రతి రోజు కనీసం 5 నుంచి 6 గంటల వరకు పని చేయాలని అలా చేస్తే రూ.2 వందల యాభై ఏడూ రూపాయల వరకు రోజువారి కూలీ వస్తాయని తెలిపారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా అవుతున్న సందర్భంగా ఉదయం 7 గంటల నుండే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులు వారంలో తమ ఖతాల్లో పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వెంట మండల సంబంధిత అధికారులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన బీజేపీ నాయకులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల నూతన కలెక్టర్‌గా నియమితులైన వరుణ్‌రెడ్డిని భారతీజ జనతాపార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిశా(డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మానిటరింగ్ అండ్ కోఆర్డినేషన్ కమిటీ) కమిటి సభ్యులు దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోట సత్యనారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు అల్లం భాస్కర్, శ్రీరామోజి నరేష్, సీనియర్ నాయకులు ఒడిసెల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మోది చిత్రపటానికి పాలాభిషేకం

*దండేపల్లి రూరల్, ప్రభాతవార్త*



విశ్వకర్మలను జాతీయులుగా గుర్తించిన భారత ప్రధాని నరేంద్రమోది విశ్వకర్మ కౌశల్ సమ్మన్ యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దండేపల్లి మండల కేంద్రంలో జయశంకర్ విగ్రహం వద్ద మోది చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సంఘనాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు చొప్పదండి రమేష్, కట్ట వెంకటేష్, వేమునూరి రాంబాబు, పాలకుర్తి లక్ష్మణ్, వేమజనూరి లక్ష్మీనారాయణ, నూతి శ్రీకాంత్, భీమోజు కరుణచారి, రవి, వెంకటేష్, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమంపై అవగాహన సదస్సు

*రామకృష్ణాపూర్, ప్రభాతవార్త*

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్కసుమన్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన మంగళవారం రోజున 14వ వార్డు పోచమ్మ బస్తి గుడి వద్ద అన్ని వార్డులకు సంబంధించి సోషల్ మీడియా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా మల్లవజ్జల విజయానంద్, గోగుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు అన్ని వార్డుల సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**- పత్తిపాక జడ్పిహెచ్‌ఎస్‌లో మన ఊరు మన బడి పనులను ప్రారంభించిన మంత్రి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కఠోర సాధన చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అవసరమైన సహాయ, సహాకారాలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మంగళవారం ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24.41 లక్షలతో మన ఊరు మన బడి కంపోనెంట్ పనులను, ఎన్ఆర్‌జిఎస్ కింద 61లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను, డిజిటల్ క్లాస్ రూంను మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ఊరు మన బడి కింద 24.41లక్షలు, ఉపాధి హామీ నిధుల కింద 61లక్షలతో నిర్మాణ పనులు చేపట్టి, 13లక్షల విలువల గల సామాగ్రి ఫర్నిచర్‌ను పాఠశాలకు అందించడం జరిగిందని, దాదాపు 98లక్షల ఖర్చుతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేశామని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో






ఉన్న మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమాన్ని రూపొందించారని, ఇది సాహసోపేతమైన నిర్ణయమని, భారత దేశంలోప ముఖ్యమంత్రి తీసుకొని ఇంత గొప్పగా చేస్తున్న దాఖలాలు లేవని మంత్రి అన్నారు. అంతకు ముందు పత్తిపాక గ్రామంలోని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, వాలీబాల్ ఆడి యువతలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి, ధర్మారం జడ్పిటిసి పున్నూరు పద్మజ జితేందర్ రావు, ఎంపిటిసి బద్ధం అజయ్ పాల్ ర ఎడ్డి, సింగిల్ విండో చైర్మన్‌లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి, పత్తిపాక గ్రామ సర్పంచ్ బద్ధం సుజాత రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్, పత్తిపాక జడ్పి ఉన్న పాఠశాల చైర్న్ జోగుల అంజయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పిఎం.షేక్, ధర్మారం తహశీల్దార్ శ్రీనివాస్, పత్తిపాక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులున్నారు.

## మంత్రి హరీష్ రావును కలిసిన ముంపు గ్రామాల సర్పంచ్‌లు



**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ముంపు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిశారు. ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ బకాయిలు చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని విడుదల చేయాలని వారు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావుకు మెమోరండం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో వేంనూర్ సర్పంచ్ కోల లత, ముర్మూర్ సర్పంచ్ స్వామి, ఎల్లంపల్లి సర్పంచ్ రవి, వేంనూర్ బిఆర్ఎస్ నాయకుడు బాకి రమేష్, పొట్యాల ఎంపిటిసి మస్కం శ్రీను ఇతర నాయకులు గౌస్ పాషా, అరుణ్ ఉన్నారు.

## ఓసిపి 5ని సందర్శించిన సింగరేణి డైరెక్టర్లు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1ఏరియాలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఓసిపి 5కి సంబంధించిన మ్యాప్‌ల ద్వారా క్వారీలోని అండర్ గ్రౌండ్ గ్యాలరీలలో, పని స్థలాలలో జరుగుతున్న పనులను పరిశీలించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఓసిపి 5 క్వారీ పని ప్రదేశాలకు వెళ్లి కోల్ బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం, షావెల్ ద్వారా బొగ్గు లోడింగ విధానం, డ్రిల్ పని స్థలాలను పరిశీలించారు. ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలలో దుమ్ము, దూళి లేవకుండా ఎప్పటికప్పుడు వాటర్ స్ప్రెయింగ్ చేయాలని, రక్షణ చర్యలు పాటిస్తూ పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, ఇంజనీర్ ఎన్‌విరావు, మెనేజర్ గోవింద రావు, కాలరీ మెనేజర్ అనిల్ గబాలే, సర్వే అధికారి మహమ్మద్ అలీ, సేఫ్టీ అధికారి పొనగోటి శ్రీనివాస్, పిసి పటేల్ ప్రతినిధి రవీందర్, ఇతర అధికారులున్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- తెలంగాణలో ఆమలవుతున్న పథకాలు దేశానికి ఆదర్శం**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెగడపల్లి - ప్రభాతవార్త:** అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని, తెలంగాణ రాష్ట్రంలో ఆమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం 49 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, మండంలో నూతనంగా మంజూరైన 65 మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను , సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 52 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాధీ ముబారక్ పథకం అనేది సీఎం కేసీఆర్ ఆలోచనలో పుట్టిందని, నిరుపేద ఆడపడుచులకు పెద్దన్నయ్యగా అండగా ఉంటున్నారన్నారు. దేశంలో 29 రాష్ట్రాలలో 130 కోట్ల జనాభలో రూ.2 వేయిల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణనే అన్నారు. కొత్తగా పెన్షన్ రావాలంటే మరొకరి చావు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి లేదన్నారు. అందరికి ఆసరా అందిస్తూ ఇంటి పెద్ద కొడుకుగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కల్టెర్ షేక్ యాస్మిన్ బాషా, ఆర్‌డివో మాధురి, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, సింగల్‌విండొ చైర్మన్లు వోరుగంటి రమణారావు, కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణు గోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న తదితరులు ఉన్నారు.



**ఆపదలో ఉన్న కుటుంభానికి ఆండగా ఉన్న మంత్రి..:** మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన బండారి పెద్ద కనుకయ్య గృహంలో గత మూడు రోజుల క్రితం సిలిండర్ పేలి పూరి గుడిసె దగ్ధం అయి రూ .5లక్షలు, 5 తులాల బంగారం, పత్తి కాలిపోగా వారి కుటుంభాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పరామర్శించి వారి కుటుంభానికి మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి రూ.2.55లక్షలు అందజేశారు. బట్టలు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మోదుంపల్లి సిద్దార్థ అనే బాలుడు తాను సొంతంగా దాచుకున్న క్విడ్ డబ్బులు రూ.1050 కనుకయ్య కుటుంభానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజారాంపల్లి సర్పంచ్ సాయిని సత్తమ్మ, ఎంపిటీసీ సభ్యులు రవి, ఉప సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయిని రవి తదితరులు ఉన్నారు.

## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన డైరెక్టర్లు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. మొదటి సారిగా ఏరియాకు వచ్చిన డైరెక్టర్లకు జిఎం ఎ.మనోహర్, అధికారులు ఘనంగా సన్మానించారు. ముందుగా వారు జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో సమావేశమై ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలపై చర్చించారు. అనంతరం ఓసిపి 3 ప్రాజెక్ట్ వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. ఉత్పత్తి మెరుగుదలకు చేపట్టాల్సిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. వారి వెంట ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పివి.రమణ, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, సర్వే అధికారులు నర్సింగ రావు, చంద్రమౌళి తదితరులున్నారు.

## కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ అభినందించారు. ఫిబ్రవరి 5న కరీంనగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్ 12 కరాటే పోటీలో పెద్దపల్లి జిల్లాకు చెందినన స్మార్ట్ కూడ్జ్ పాఠశాల స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. కరాటే పోటీలలో ఇద్దరు విద్యార్థులు విజయం సాధించి మొదటి స్థానంలో జె.లోకేష్, రెండవ స్థానంలో కె.అమృతదేశ్వర్ నిలిచారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్‌లో మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, రామక్రిష్ణ, కరాటే మాస్టర్ లక్ష్మి నర్సయ్య, విద్యార్థులున్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన సింగరేణి ఆర్జీ 2,3 జిఎంలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పెద్దపల్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావులు మంగళవారం కలిశారు. ఓసిపిల విస్తరణలో భాగంగా ఆర్జీ 2 ఏరియాకు సంబంధించి పెద్దంపేట గ్రామంలో భూసేకరణ, ఆర్జీ 3 ఏరియాకు సంబంధించి భూసేకరణ, ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించిన విషయాలను కూడా చర్చించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్‌ను జిఎంలు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## డైరీని అవిష్కరించిన డిఈవో రాధకిషన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** బహుజన క్లాస్ టీచర్స్ అసోసియోషన్ డైరిని మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో డిఈవో కార్యలయంలో జిల్లా విద్యాధికారి రాధకిషన్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, లక్ష్మినారయణ, రాంగోపాల్, సుధాకర్, రాజన్న పాల్గొన్నారు.

